

గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లపై జీఎం సమీక్ష 8లో..

బీ పవర్‌హౌస్‌ను 500మెగావాట్లకు విస్తరించండి 8లో..

అవిశ్వాసంపై తగ్గేదేలే..

- జడ్పీ చైర్మన్‌పై అవిశ్వాసానికి వారం రోజులుగా యత్నాలు
- వ్యతిరేక శిబిరంలో 8 మంది.. మరొకరి కోసం ప్రయత్నాలు
- చైర్మన్ వెంట నలుగురు జడ్పీటీసీ సభ్యులు



(ఆంధ్రజ్యోతి, పెద్దపల్లి)

జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్‌పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టనున్నారనే అంశంపై వారం రోజులుగా జిల్లాలో చర్చ జరుగుతోంది. రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అండదండలతో బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన జడ్పీటీసీ సభ్యులే అవిశ్వాసానికి పూనుకున్నారు. చైర్మన్ వెంట నలుగురు జడ్పీటీసీ సభ్యులు ఉండగా, ఆయన వ్యతిరేక శిబిరంలో ఎనిమిది మంది ఉన్నారు. అవిశ్వాసం నెగ్గేందుకు అనుకూలంగా ఏడుగురు సభ్యులు ఓటు వేసినా, సమావేశం నిర్వహించేందుకు కోరం 9 మంది సభ్యులు హాజరుకావాలి. చైర్మన్ శిబిరంలో ఉన్న నలుగురిలో ఒకరిని ఎలాగైనా తమ వైపునకు తిప్పుకోవాలని, దావోస్ నుంచి వచ్చేలోపు ఈ తతంగం పూర్తిచేయాలని మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నట్లు తెలుస్తున్నది.

చైర్మన్‌ను ఆ పదవి నుంచి దించేందుకు మంత్రి శ్రీధర్‌బాబు, పదవిని కాపాడుకునేందుకు పుట్ట మధూకర్ తగ్గేదెలే.. అన్నట్లుగా వ్యవహరిస్తుండడంతో జిల్లాలో జడ్పీ రాజకీయాలు వేడెక్కాయి. చైర్మన్ వెంట ధర్మారం, అంతర్గాం, మంథని, ఓదెల జడ్పీటీసీ సభ్యులు పుస్కూరి పద్మజ, ఆముల నారాయణ, తగరం సుమలత, గంటా రాములు యాదవ్ ఉన్నారు. వీరిలో ధర్మారం జడ్పీటీసీ సభ్యురాలు పుస్కూరి పద్మజను తమ వైపునకు తిప్పుకునేందుకు చైర్మన్ వ్యతిరేక శిబిరానికి చెందిన ఇద్దరు గురువారం ధర్మారం వెళ్లి ఆమె భర్త జితేందర్‌రావుతో మంతనాలు జరిపారని సమాచారం. అయితే తాము పార్టీ నిర్ణయానికి వ్యతిరేకంగా నడుచుకునేది లేదని స్పష్టం చేశారని, విషయం తెలుసుకున్న పుట్ట మధూకర్ బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన ఒక నాయకుడిని ధర్మారం పంపించగా, ఆయనతో కూడా అదే విషయాన్ని స్పష్టం చేశారని తెలుస్తున్నది. అవిశ్వాసానికి మద్దతు ఇచ్చే వారికి ఒక్కొక్కరికి 10 లక్షల రూపాయలు ఇస్తున్నారని ప్రచారం జరుగుతున్నది.

తొమ్మిది మంది హాజరైతేనే..

జిల్లాలోని 13 గ్రామీణ మండలాలకు 2019లో జరిగిన జిల్లా పరిషత్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ 11 స్థానాలను, కాంగ్రెస్ పార్టీ స్థానాలను కైవసం చేసుకున్నది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓదెల జడ్పీటీసీ గంట రాములు బీఆర్‌ఎస్‌లో చేరగా, బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన పెద్దపల్లి జడ్పీటీసీ బండారు రామ్మూర్తి బీఎస్పీలో, పాలకుర్తి జడ్పీటీసీ సభ్యురాలు కందుల సంధ్యా రాణి బీజేపీలో చేరి రామగుండం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేశారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగా, జిల్లాలో మూడు నియోజకవర్గాల్లోనూ కాంగ్రెస్ గెలుపొందింది. మంథని నియోజక వర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మరోసారి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ పై గెలుపొందారు. 2018 ఎన్నికల్లో శ్రీధర్‌బాబు గెలుపొందగా, పుట్ట మధూ కర్ 2019లో జరిగిన జిల్లా పరిషత్ ఎన్నికల్లో కమాన్‌పూర్ జడ్పీటీసీగా గెలుపొంది జడ్పీ చైర్మన్‌గా ఎన్నికయ్యారు. గత ప్రభుత్వ హయాంలో శ్రీధర్‌బాబు జడ్పీ సమావేశాలకు హాజరుకాలేదు.

జడ్పీలో కాంగ్రెస్‌కు బలం లేకపోయినా, బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన జడ్పీటీసీలతో చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు మంత్రి శ్రీధర్‌బాబు మంత్రాంగం నడిపి పావులు కదిపినట్లుగా తెలుస్తోంది. మొదట 9మంది జడ్పీటీసీల సంతకాలు సేకరించినప్పటికీ ఒకరు వెనక్కి వెళ్లడంతో మరొకరి కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. అవిశ్వాసం పెట్టేందుకు ఏడుగురు జడ్పీటీసీలు సరిపోతారు. అదే అవిశ్వాసంపై మీటింగ్ పెట్టేందుకు కోరం ప్రకారం 9 మంది సభ్యులు హాజరుకావాలి. ఆ మేరకు జడ్పీ చైర్మన్ వెంట ఉన్న నలుగురు జడ్పీటీసీల్లో ఒక్కరిని తమ వైపునకు తిప్పుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే టికెట్ కోసం తీవ్రంగా ప్రయత్నించిన జూలపల్లి జడ్పీటీసీ బొద్దుల లక్ష్మణ్ అవిశ్వాసానికి ఆర్థిక సహాయం అందిస్తున్నారని ప్రచారం జరుగుతున్నది. ఒకవేళ అవిశ్వాస తీర్మానం కొలిక్కి వస్తే ఆయననే జడ్పీ చైర్మన్ చేయనున్నారని సమాచారం. తొమ్మిది మంది సంతకాలు పెడితేనే అడుగు ముందుకు వేయాలని వ్యతిరేక శిబిరం భావిస్తుండగా, నలుగురు జడ్పీటీసీ సభ్యులు జారిపోకుండా జడ్పీ చైర్మన్ పకడ్బందీగా వ్యవహరిస్తున్నారు. ఎలాగైనా అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాల్సిందేనని వ్యతిరేక శిబిరం సభ్యులు ఒక సభ్యుడి కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. ఒకవేళ తీర్మానం పెడితే బీఆర్‌ఎస్ పార్టీ తమ సభ్యులకు విప్ జారీ చేయాలని చూస్తున్నది. ఏం జరగనున్నదో ఒకటి, రెండు రోజుల్లో తేలనున్నది.

మద్యం సేవించి వాహనాలు నడుపవద్దు..

- ఎంవీఐ మసూద్ అలీ



అవగాహన కల్పిస్తున్న మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్

పెద్దపల్లి, జనవరి 18 (ఆంధ్రజ్యోతి) : వాహన డ్రైవర్లు మద్యం సేవించి వాహనం నడుపరాదని మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ మసూద్ అలీ అన్నారు. రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా జిల్లా కేంద్రంలోని వ్యాన్‌డ్రైవర్స్, ఓనర్స్ అసోసియేషన్‌లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎంవీఐ మసూద్ అలీ మాట్లాడుతూ వాహనదారులు వాహనానికి సంబంధించిన ధ్రువపత్రాలు తప్పనిసరిగా వెంట ఉంచుకోవాలని, డ్రైవర్‌లకు లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. వాహనాలు నడిపేటపుడు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంవీఐ మధు, ఉమర్ పరూఖ్‌తోపాటు వ్యాన్ డ్రైవర్ల అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు బూత్కురి తిరుపతి, మహ్మద్ ఆరీఫ్ అలీ, రఘు, సదయ్య, స్వామి, బాలాజిసింగ్, రాజబాబు, మహేందర్, ఎండీ ఇర్ఫాన్ డ్రైవర్లు, ఓనర్లు పాల్గొన్నారు.

కూలీల మృతిపై రాజకీయ పక్షాల ఆగ్రహం

- బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్, సీపీఐ, టీడీపీ డిమాండ్
- సొసైటీపై పోలీస్, ఎక్సైజ్ అధికారుల కేసులు

కోల్‌సిటీ, జనవరి 18: గోదావరిఖనిలో కల్లు తాగి ఇద్దరు కూలీలు మృతి చెందిన ఘటనపై రాజకీయ పక్షాలు గరమయ్యాయి. అధికార కాంగ్రెస్‌తో పాటు సీపీఐ, టీడీపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం కాంగ్రెస్ నాయకులు మహంకాళి స్వామి, పాతిపెల్లి ఎల్లయ్య, తిప్పారపు శ్రీనివాస్, గట్ల రమేష్, నజీమొద్దీన్, సీపీఐ నాయకులు కనకరాజు, గౌతం గోవర్ధన్, మార్కపురి సూర్య, రేణికుంట్ల ప్రీతం, టీడీపీ నాయకులు పెద్దపల్లి సత్యనారాయణ, ఏడుకొండలు తదితరులు బాధితుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. కల్తీకల్లును తాగడం వల్లే ఇద్దరు కూలీలు మామిడి రమేష్, నాంపెల్లి నవీన్‌లు మృత్యువాత పడ్డారని, బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వం వారికి తగిన పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. మృతుల కుటుంబాలకు సొసైటీ నిర్వాహకులు, కాంట్రాక్టర్లు నష్టపరిహారం చెల్లించాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. గోదావరిఖని ఏసీపీ తులా శ్రీనివాసరావు, వన్‌టౌన్ సీఐలు ప్రమోద్‌రావు, ప్రసాద్‌రావు, రామగుండం సీఐ, ఎస్‌ఐలు బందోబస్తు నిర్వహించారు. రాజకీయ పక్షాల నిరసనతో సొసైటీ కాంట్రాక్టర్లు బాధిత కుటుంబాలకు అంత్యక్రియల ఖర్చుల క్రింద ఒక్కో కుటుంబానికి రూ.50వేల చొప్పున చెల్లించారు.

కల్తీకల్లు సేవించడం వల్లే రమేష్, నవీన్‌లు మృతిచెందారని, వీరి మరణానికి కారణమైన కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు మహంకాళి స్వామి, పాతిపెల్లి ఎల్లయ్య, తిప్పారపు శ్రీనివాస్, సాంబమూర్తి, గట్ల రమేష్, సింహాచలంలు పోలీస్ అధికారులను కోరారు. ఈ మేరకు గోదావరిఖని ఏసీపీ తులా శ్రీనివాసరావును కలిసి నిస్పక్షపాతంగా విచారణ జరపాలని కోరారు.

కాగా, కల్లు సేవించి తన తండ్రి మృతిచెందాడని రమేష్ కుమారుడు అవినాష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు వన్‌టౌన్ పోలీసులు గోదావరిఖని వన్ డిపో సొసైటీ బాధ్యులపై కేసు నమోదు చేశారు. సొసైటీలోని డైరెక్టర్లు, కాంట్రాక్టర్లపై కేసు నమోదు చేసినట్టు వన్‌టౌన్ పోలీసులు పేర్కొన్నారు. అలాగే కేసును సుమోటోగా తీసుకుని సొసైటీపై కేసు నమోదు చేశామని, శాంపిల్స్‌ను ల్యాబ్‌కు పంపినట్టు ఎక్సైజ్ సీఐ తెలిపారు. కాగా కల్లు డిపోలో సేకరించిన శాంపిల్స్, పోస్టుమార్టంలో బయటపడిన శాంపిల్స్‌ను ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపినట్టు పోలీసులు పేర్కొన్నారు.

డీఏలను వెంటనే విడుదల చేయాలి

డీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అప్పిడి సంతోష్‌రెడ్డి



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

ఎలిగేడు, జనవరి 18 : పెండింగ్‌లో ఉన్న మూడు డీఏలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అప్పిడి సంతోష్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సుల్తాన్‌పూర్‌లో 2024 నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వం వెంటనే ప్రమోషన్లు, బదిలీల ప్రక్రియను చేపట్టాలని, 317జీవో బాధితులు అందరికీ న్యాయం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో డీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ పి.వెంకటేశ్వర్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఎం.రామ్మోహన్, హైస్కూల్ హెచ్‌ఎం ఏ.నరేంద్రచారి, డీటీఎఫ్ నాయకులు వెంకటేశ్వర్లు, రాములు, ఉపాధ్యాయులు సంధ్య, బాలకృష్ణ, వేణు, కుమారస్వామి, పద్మ, బాలకృష్ణ, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

ఇటుక బట్టీల్లో అధికారుల విచారణ



రాఘవపూర్ ఇటుకబట్టీల్లో విచారణ చేపడుతున్న అధికారులు

పెద్దపల్లి రూరల్, జనవరి 18 : జిల్లాలోగల ఇటుక బట్టీలపై లోకాయుక్తలో ఫిర్యాదు మేరకు అధికారులు రెండో రోజు విచారణ చేపట్టారు. జిల్లాలో ఇటుక బట్టీలు ఎన్ని ఉన్నాయి, అవి ఎవరెవరి భూముల్లో కొనసాగుతున్నాయి, తదితర అంశాలపై మూడు నెలల క్రితం గోదావరిఖని చెందిన ఓ వ్యక్తి లోకాయుక్తలో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు మండలంలోని రాఘవపూర్, రంగాపూర్ ఇటుక బట్టీల్లో పంచాయతీరాజ్, రెవెన్యూ, మైనింగ్, కాలుష్య నియంత్రణ శాఖల ఆధ్వర్యంలో అన్ని బట్టీల్లో వివరాలు సేకరిస్తున్నారు.

బస్సులు రాక మోడల్ స్కూల్ విద్యార్థుల ఇబ్బందులు

కాల్వశ్రీరాంపూర్, జనవరి 18: మోడల్ స్కూల్‌కు గోదావరిఖని, హుజురాబాద్ డిపోల బస్సులు రాకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండలంలోని మల్యాల గ్రామ శివారులో మోడల్ స్కూల్‌లో మండలంలోని ఆయా గ్రామాల నుంచి విద్యార్థులు ప్రతి రోజు చదువుకునేందుకు బస్సుల్లో వస్తూపోతుంటారు. గురువారం గోదావరిఖని, హుజురాబాద్ డిపోల నుంచి బస్సుల రాకపోవంతో విద్యార్థులు నానా అవస్థలు పడ్డారు. గోదావరిఖని నుంచి వచ్చే బస్సులో వెన్నంపల్లి, కూనారం, మంగపేట, గంగారం గ్రామాలకు చెందిన విద్యార్థులు ఆ బస్సులో ఆదర్శ పాఠశాలకు వస్తుంటారు. హుజూరాబాద్ నుంచే వచ్చే బస్సులో మీర్జంపేట, కిష్టంపేట, మొట్లపల్లి, చిన్నరాతుపెల్లి తదితర గ్రామాల నుంచి విద్యార్థులు ఆదర్శ పాఠశాలకు వస్తుంటారు. ఈ రెండు డిపోల బస్సులు నడవని కారణంగా అవస్థలు పడ్డట్టు విద్యార్థులు పేర్కొన్నారు. కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రం నుంచి మోడల్ స్కూల్ వరకు సుమారు 5 కిలోమీటర్ల వరకు ఉంటుంది. ఈ బస్సులు రాని కారణంగా విద్యార్థులు మోడల్ స్కూల్ వరకు నడవక తప్పడం లేదని వాపోయారు. గోదావరిఖని డిపోకు చెందిన బస్సు అప్పుడప్పుడు సరిగా రాదని, దీంతో ప్రైవేట్ వాహనం ద్వారా కాల్వశ్రీరాంపూర్‌కు వచ్చి అక్కడినుంచి మోడల్ స్కూల్ వరకు నడిచి వెళ్లక తప్పడం లేదని విద్యార్థులు పేర్కొంటున్నారు. ఈ విషయంపై ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు స్పందించి బస్సు సౌకర్యం కల్పించాలని విద్యార్థులు విజ్ఞప్తి చేస్తున్నారు.

దళితబంధు పథకాన్ని కొనసాగించాలి

- తహసీల్దార్‌కు దళిత సంఘాల వినతి

ధర్మారం, జనవరి 18: దళితులు ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశంతో గత ప్రభుత్వం అమలుచేసిన దళితబంధు పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించాలని కోరుతూ గురువారం దళిత సంఘాల ఆధ్వర్యంలో నాయకులు తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ పథకం ద్వారా మొదటి విడతలో వంద మందికి రుణాలను అందించారని వారు పేర్కొన్నారు. రెండో విడతలో దళిత బంధు కింద ఎంపిక చేసిన లబ్ధిదారులకు రుణాల మంజూరు నేపథ్యంలో శాసనసభ ఎన్నికలు రావడంతో నిలిపివేశారని వారు వివరించారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా దళితబంధు పథకాన్ని కొనసాగించి దళితులకు రుణాలను మంజూరు చేయాలని వారు కోరారు. వినతి పత్రం సమర్పించిన వారిలో దళిత సంఘాల నాయకులు సుంచు మల్లేశం, పెర్క భానేష్, చొప్పదండి మల్లేశం, దుర్గయ్య, శనిగారం మల్లేశం, కాంపెల్లి తిరుపతి తదితరులు ఉన్నారు.

అక్రమంగా నిల్వ చేసిన రేషన్ బియ్యం పట్టివేత

ధర్మారం, జనవరి 18: ధర్మారం మండల కేంద్రంలో సిరిగిరి సమ్మయ్య అలియాస్ టోని అనే వ్యక్తి ఇంటిలో గురువారం రాత్రి అక్రమంగా నిల్వచేసిన రేషన్ బియ్యంను ఎస్సై సత్యనారాయణ ఆధ్వర్యంలో పోలీసులు పట్టుకున్నారు. సమ్మయ్య ఇంటిలో అక్రమంగా రేషన్ బియ్యం నిల్వ చేశాడని వచ్చిన సమాచారం మేరకు అతడి ఇంటిలో తనిఖీ చేశామన్నారు. తనిఖీలో 4.5 క్వింటాళ్ల బియ్యం పట్టుబడినట్లు ఎస్సై సత్యనారాయణ తెలిపారు. సివిల్ సప్లై అధికారులకు సమాచారం ఇచ్చినట్టు ఆయన తెలిపారు.

బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా సునీల్‌రెడ్డి



సునీల్‌రెడ్డి

మంథని, జనవరి 18: భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడిగా మంథనికి చెందిన చంద్రుపట్ల సునీల్‌రెడ్డిని నియమిస్తూ గురువారం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటివరకు గోదావరిఖనికి చెందిన రావుల రాజేందర్ అధ్యక్షుడిగా పనిచేశారు. బీజేపీలో తొలిసారిగా మంథని ప్రాంతానికి ప్రాధాన్యమిస్తూ సునీల్‌రెడ్డిని నియమించారు. ఈ సందర్భంగా సునీల్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని పార్టీ నేతలను, క్యాడర్‌ను సమన్వయం చేసుకుంటూ ప్రజా సమస్యలపై పోరాడుతూ జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. సునీల్‌రెడ్డి నియామకంపై మంథని ప్రాంత బీజేపీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలి

- కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



డ్రోన్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్


అంతర్గాం, జనవరి 18:రైతులు వ్యవసాయంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని అధిక దిగుబడులు, లాభాలు సాధించాలని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం అంతర్గాం మండలంలోని పెద్దంపేటలో పురుగుల మందుల పిచికారి, విత్తనాలు చల్లే పరికరం డ్రోన్‌ను ప్రారంభించి కలెక్టర్ ఈ మేరకు మాట్లాడారు. కూలీల కొరత నేపథ్యంలో రైతులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వైపు దృష్టి సారించాలని పేర్కొన్నారు. డ్రోన్ పరికరంతో ఖర్చు, సమయం ఆదా అవుతుందని పేర్కొన్నారు. డ్రోన్ పరికరాన్ని లైవాన్ నుంచి కొనుగోలు చేసిన రాయదండి గ్రామానికి చెందిన యువ రైతులు పల్లె శ్యామ్, రాజులను కలెక్టర్ అభినందించారు. 20లీటర్ల కెపాసిటీ ట్యాంక్ గల డ్రోన్‌తో 15నిమిషాల్లో ఎకరం పొలంలో మందును పిచికారీ చేయవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, తహసీల్దార్ రాంమోహన్‌రావు, ఎంపీడీఓ యాదగిరి, వ్యవసాయ అధికారి రాంబాబు, సర్పంచ్‌లు మేరుగు భాగ్యమ్మగురువయ్యగౌడ్, ధర్మాజీ కృష్ణ, ఎంపీటీసీ కొలిపాక శరణ్యమధుకర్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

సమ్మక్క జాతర ప్రదేశాన్ని సందర్శించిన కలెక్టర్

అంతర్గాం మండల పరిధిలోని గోలివాడ శివారు గోదావరి తీర ప్రాంతంలో వచ్చేనెల 21 నుంచి 24వరకు జరుగనున్న శ్రీ సమ్మక్క-సారలమ్మ జాతర ప్రదేశాన్ని గురువారం కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ సందర్శించారు. ఈ సందర్భంగా భక్తుల స్నానఘట్టాలు, క్యూలైన్లు, భక్తుల విడిది మొదలగు ప్రాంతాలను పరిశీలించారు. జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బంది కలుగకుండా ఏర్పాట్లు త్వరగా పూర్తిచేయాలని జాతర కమిటీ సభ్యులకు సూచించారు. జాతర ప్రదేశంలో భక్తు కోసం జరిగే ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని స్థానిక తహసీల్దార్ పీ రాంమోహన్‌రావు, ఎంపీడీవో బీ యాదగిరిలను ఆదేశించారు. భక్తులకు మౌలిక సదుపాయాల కల్పన కోసం ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దుర్గం విజయ, జడ్‌టీపీసీ ఆముల నారాయణ, వైస్‌ఎంపీపీ మట్ట లక్ష్మీమహేందర్‌రెడ్డి, జాతర కమిటీ చైర్మన్‌పెంద్రు హనుమాన్‌రెడ్డి, సభ్యులు కోల రాంమూర్తిగౌడ్, ఆవుల గోపాల్‌యాదవ్, బాలసాని సత్తయ్యగౌడ్, దొంతుల గంగయ్య, పల్లికొండ తిరుపతి పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలపై సంఘటితంగా పోరాడాలి

- రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్

గోదావరిఖని, జనవరి 18: రైల్వే కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సంఘటితంగా పోరాడాలని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పిలుపునిచ్చారు. గురువారం హైదరాబాద్‌లోని సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ జనరల్ బాడీ సమావేశానికి జీఎం అరుణ్‌కుమార్ జైన్‌తో పాటు ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అనుబంధ రైల్వేసంఘాలైన ఎన్‌ఎఫ్ఐఆర్, ఎస్‌సీఆర్ ఏఎస్‌ఎస్ సంఘాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వే ప్రయాణికులు సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుతున్నారంటే కార్మికుల పాత్ర ముఖ్యమైనదని, ప్రతి కార్మికుడు అంకిత భావంతో, నిబద్ధతతో పని చేస్తున్నారన్నారు. కార్మికుల సమస్యలపై సంఘాల నాయకులు ఎనలేని కృషి చేస్తున్నా రని, సమస్యలు పరిష్కారం కావాలంటే సంఘటితంగా పోరాటం చేస్తేనే సమస్యలు పరిష్కారమవుతాయని, కార్మికుల సంరక్షణ, అభివృద్ధి లక్ష్యంగా పని చేయాలని చెప్పా రు. రాబోయే రోజుల్లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టబోతుందని, పెడింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించడంతో పాటు కొత్త ప్రాజెక్టుల ఏర్పాటు జరుగుతుందన్నారు.

ఈ సమావేశంలో మర్రి రాఘవయ్యతో పాటు విజయ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ మతోన్మాద విధానాలను ప్రతిఘటించాలి

సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముత్యంరావు



సమావేశంలో మాట్లాడుతున్న ముత్యంరావు

కాల్వశ్రీరాంపూర్, జనవరి 18: బీజేపీ అనుసరిస్తున్న విధానాలను ప్రతిఘటించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యంరావు అన్నారు. గురువారం సీఐటీయూ మండల కమిటీ సమావేశం కాల్వశ్రీరాంపూర్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యంరావు పాల్గొని మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద, కార్పొరేట్ విధానాలను ప్రతిఘటించాలని, అందుకు కార్మికవర్గం ఐక్య పోరాటం నిర్వహించాలన్నారు. దేశంలోని ప్రభుత్వరంగ సంస్థలను కార్పొరేట్ కంపెనీలకు అమ్మడం, కార్మికవర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను, హక్కులను, సౌకర్యాలను నిర్వీర్యం చేయడం, వ్యవసాయరంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పడం నిరుద్యోగాన్ని పెంచుతుందన్నారు. ప్రజల అసంతృప్తి, ఆవేదనను పక్కదారి పట్టించడానికి మత రాజకీయాలు చేస్తూ ప్రజలను భ్రమల్లో ముంచడం బీజేపీ నైజమన్నారు. బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్, మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా జరుగుతున్న ఉద్యమంలో జిల్లాలోని కార్మికవర్గం పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ డ్రైవర్ల మెడకు ఉరితాళ్లుగా మారిన మోటర్ వాహన చట్టంలో తెచ్చిన సవరణలను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పెడింగ్‌లో ఉన్న కనీస వేతనాల జీవోలను వెంటనే సవరించాలన్నారు. కనీస వేతనం నెలకు రూ.26వేలుగా నిర్ణయించి పరిశ్రమల్లో, అసంఘటిత రంగంలో పని చేస్తున్న కార్మికుల జీవన ప్రమాణాలు పెంచడానికి కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మంద రాజేందర్, సీఐటీయూ మండల నాయకులు దొడ్డ రాజబాబు, కలవేని గట్టయ్య, ఎండీ గౌసుద్దీన్, చల్ల రాజయ్య, అంబాల లక్ష్మణ్, అంజయ్య, ప్రేమ్ పాల్గొన్నారు.

కాలువ గండికి మరమ్మతులు చేపట్టాలి

చొప్పదండి, జనవరి 18: మండలంలోని రుక్మాపూర్ శివారులోని డి-89 కాలువకు పడ్డ గండికి వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఎంపీపీ చిలుక రవీందర్ అన్నారు. ఈ మేరకు గురువారం ఆయన కాలువ గండిని పరిశీలించారు. అధికారులు వెంటనే గండిని పూడ్చాలని కోరారు.

ఫిబ్రవరి 11న ప్రవేశ పరీక్ష

తిమ్మాపూర్, జనవరి 18: తెలంగాణ రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, సాధారణ గురుకుల పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి ఐదో తరగతి ప్రవేశాల కోసం ఉమ్మడి ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 11న నిర్వహించనున్నట్లు మండలంలోని అలుగునూర్ సీఓఈ ప్రిన్సిపాల్ దేవేందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నాల్గో తరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఈ పాఠశాలలో ప్రవేశాలకు ఈ నెల 20వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు.

టెండర్లకు ఆహ్వానం

కరీంనగర్ క్రైం, జనవరి 18 : కరీంనగర్ జిల్లా జైలులో ఆహారపదార్థాలు, వస్తువులు, వివిధ రకాల స్టీల్ ఫర్నిచర్ తయారీ ముడిసరుకు సరఫరా చేసేందుకు టెండర్లు ఆహ్వానిస్తున్నట్లు జైలు సూపరింటెండెంట్ జి సమ్మయ్య గురువారం ఒక ప్రటనలో తెలిపారు. 18వ తేదీ నుంచి టెండర్ దరఖాస్తులు జైలులో అందుబాటులో ఉంటాయని, 23న టెండర్లు తెరవబడుతాయన్నారు. వివరాలకు 9494632431 ఫోన్‌లో సంప్రదించాలని కోరారు.

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	సినీ ప్లానెట్ - కొంపల్లి
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఆర్.కె. - బంజారాహిల్స్	ఏషియన్ రాధిక - కాప్రా
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
గలేరియా - పంజాగుట్ట	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
ఐకాన్ - హైటెక్‌సిటీ	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	మిరాజ్ సినిమాస్ - చందానగర్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	లక్ష్మీనరసింహ - మియాపూర్
అట్రియమ్ - గచ్చిబౌలి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఎస్2 నోమ - మల్లాపూర్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	మూవీటైమ్ - అమీర్‌పేట
ఎం.పి మాల్ - కాచిగూడ	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
జిఎస్ఎమ్ - మదీనగూడ	టివోలి - సికింద్రాబాద్
నెక్లెస్ సత్య - కవాడిగూడ	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
మంజీరామాల్ - కూకట్‌పల్లి	షా షహెన్‌షా - చింతల్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్
మంత్రామాల్ - అత్తాపూర్	మూవీమ్యాక్స్ - మౌలాలి
సుధా - శాలిబండ	జె.పి.సినిమాస్ - చందానగర్

విద్యుత్ మోటార్ల దొంగల అరెస్ట్


మాట్లాడుతున్న ఎస్పీ ప్రభాకర్‌రావు

జగిత్యాలరూరల్, జనవరి 18: జిల్లాలోని జగిత్యాలరూరల్ మండలం, రాయికల్, బీర్‌పూర్, మెట్‌పల్లి మండలాల్లోని పలు చోట్ల కొన్నిరోజులుగా వ్యవసాయబావుల వద్ద విద్యుత్ మోటార్ల దొంగతనాలకు పాల్పడుతున్న నిర్మల్ జిల్లా కడెం మండలం పెద్దూర్ గ్రామానికి చెందిన చిన్నమనేని మహేష్, బసగుట్ట నవీన్‌లను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు జిల్లా అడిషనల్ ఎస్పీ ప్రభాకర్‌రావు తెలిపారు. గురువారం జగిత్యాల రూరల్ స్టేషన్ లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో నిందితుల వివరాలను వెల్లడించారు. ఇటీవలి కాలంలో తరచుగా వ్యవసాయబావుల వద్ద వ్యవసాయ విద్యుత్ మోటార్లు దొంగతనం జరుగుతుండటంతో ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ ఆధ్వర్యంలో డీఎస్పీ వెంకటస్వామి, రూరల్ సీఐ ఆరీఫ్‌అలీఖాన్, ఎస్సై సధాకర్ తో పాటు సిబ్బందితో స్పెషల్ టీం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నేరస్థులను పట్టుకునే క్రమంలో భాగంగా జగిత్యాల అర్బన్ మండలం ధరూర్ శివారులో ఎస్సై సధాకర్ ఆధ్వర్యంలో సిబ్బంది వాహనాలు తనిఖీ చేస్తుండగా గురువారం ఉదయం 9.30 గంటల సమయంలో స్విఫ్ట్ డిజైర్ కారులో ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించినట్లు తెలిపారు. కారును తనిఖీ చేయగా అందులో నాలుగు విద్యుత్‌మోటార్లు, వాటికి సంబంధించిన పరికరాలు డిక్కీలో లభించినట్లు తెలిపారు. కారులో ఉన్న ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకొని విచారించగా జిల్లా వ్యాప్తంగా పలు చోట్ల దొంగిలించిన వ్యవసాయవిద్యుత్ మోటార్లను విక్రయించడానికి వెళ్తున్నట్లు తెలిపారు. మరింత లోతుగా నేరస్థులను విచారించగా మరో 18 వ్యవసాయ విద్యుత్ మోటార్లను జిల్లా వ్యాప్తంగా దొంగిలించినట్లు నిందితులు ఒప్పుకున్నట్లు తెలిపారు. నిందితులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన రూరల్ సీఐ ఆరీఫ్‌అలీఖాన్, ఎస్సై సధాకర్‌లను అడిషనల్ ఎస్పీ అభినందించారు. కానిస్టేబుల్స్ నసీర్‌ఖాన్, శ్రీనివాస్, గంగాధర్ లకు రివార్డులను అందజేశారు.


పోలీసులు స్వాధీనం చేసుకున్న కారు, విద్యుత్‌మోటార్లు

శ్రీరామపాదుకలకు ప్రత్యేక పూజలు


స్వామీజీకి స్వాగతం పలుకుతున్న ఆలయ అర్చకులు, అధికారులు

వేములవాడ, జనవరి 18: అయోధ్యలోని బాల రాముడి ఆలయంలో అభిషేకం జరిపించి తీసుకువచ్చిన శ్రీరామపాదుకలకు వేములవాడ రాజరాజేశ్వరస్వామి వారి దేవస్థానంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిజామాబాద్ జిల్లా ఎడపల్లిలోని శ్రీరామ పీఠంకు చెందిన స్వామీజీ సురేష్ ఆత్మారాం రామదాసు నేతృత్వంలోని బృందం ఈనెల ఏడో తేదీన అయోధ్యలోని బాలరాముడి ఆలయంలో పాదుకలకు అభిషేకం జరిపించిన అనంతరం సూరజ్ ఖుండ్, భరత్ ఖుండ్ ప్రాంతాల్లోనూ ప్రత్యేక అభిషేకం జరిపించిన శ్రీరామపాదుకలను తలపై పెట్టుకుని పాదయాత్రగా బయలుదేరి 17వ తేదీన కొండగట్టు చేరుకున్నామని స్వామీజీ సురేష్ ఆత్మరామ్ రామదాసు తెలిపారు. శ్రీరామపాదుకలతో వచ్చిన ఆయనకు ఆలయ అర్చకులు అధికారులు స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

ఖేలో ఇండియా సౌత్ జోన్ క్రీడలకు ఎంపిక

కోనరావుపేట, జనవరి 18: ఖేలో ఇండియా ఉమెన్స్ సౌత్ జోన్ ఉషూ పోటీల్లో జిల్లాకు చెందిన ఇద్దరు క్రీడాకారులు పాల్గొనన్నట్లు ఉషూ ఎన్ఐఎస్ కోచ్ అక్కెనపల్లి వినోద్ గురువారం ఒక ప్రటనలో తెలిపారు. ఉమెన్స్ లీగ్ పోటీలు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, తమిళనాడు వారి ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పసుల జెస్సిక 39 కేజీల విభాగంలో, నూకల సుదీప్తి 33 కిలోల విభాగంలో పాల్గొనున్నట్లు పేర్కొన్నారు. ఎంపికైన క్రీడాకారులను జిల్లా డీవైఎస్‌వో రాందాస్, ఎస్‌జీఎఫ్ సెక్రెటరీ దేవత ప్రభాకర్, అక్కినపల్లి వినోద్, ఎమ్.ప్రియాంక, డి.రోహిత్ అభినందించారు.

ఇద్దరు అనుమానితుల పట్టివేత

సిరిసిల్ల క్రైం, జనవరి 18: సిరిసిల్ల పట్టణం చంద్రంపేటలోని లింగంపల్లి చంద్రయ్యకు చెందిన వ్యవసాయబావి వద్ద గురువారం కరెంటు మోటారును ఎత్తుకెలుతున్న ఇద్దరు అనుమానితులను గ్రామస్థులు పట్టుకొని పోలీసులకు అప్పగించారు. తమ కరెంటు మోటారు ఎత్తుకెళ్లారని చట్టుపక్కల తిరుగుతుండగా ద్విచక్రవాహనంపై పెట్టుకొని వెలుతున్న అనుమానితులైన గంధం సతీష్, బూర తిరుపతిని పట్టుకొని పోలీస్‌స్టేషన్‌లో అప్పగించామని రైతు చంద్రయ్య తెలిపారు. చంద్రయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని టౌన్ సీఐ రఘుపతి తెలిపారు.

సమస్యల పరిష్కారానికి కృషి


మాట్లాడుతున్న టీపీఆర్టీయూ వ్యవస్థాపక అధ్యక్షుడు హర్షవర్ధన్‌రెడ్డి

హుజూరాబాద్‌రూరల్, జనవరి 18: ఉద్యోగ, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తనవంతు బాధ్యతగా కృషి చేస్తానని టీపీఆర్టీయూ వ్యవస్థాపక అధ్యక్షుడు గాలిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. బుధవారం రాత్రి టీపీఆర్టీయూ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, ఉపాధ్యాయుడు ఆరె రాకేష్‌రెడ్డి ఇంట్లో ఆవరణలో నిర్వహించిన సమావేశం ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా భూపా లపల్లి జిల్లాలో పనిచేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఉద్యోగ, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పష్టమైన అవగాహన ఉందని చెప్పారు. సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తారని తెలిపారు. అనంతరం పలువురు కాంగ్రెస్ నాయకులు ఆయనను శాలువాతో సత్కారించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పర్వత సత్యనారాయణ, అధ్యక్షుడు గార్లపాటి ఉమాకర్‌రెడ్డి, గౌరవ అధ్యక్షులు మంచిరెడ్డి అనంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అగ్నిగుండాల్లో నడిచిన భక్తులు


అగ్ని గుండం నుంచి నడుస్తున్న భక్తులు

భీమదేవరపల్లి, జనవరి 18: కొత్తకొండ వీరభద్రస్వామి జాతరలో ప్రధాన ఘట్టమైన అగ్ని గుండాల క్రతువు భక్తి పారవశ్యంతో సాగింది. గురువారం తెల్లవారు జామున కణకణ మండే అగ్నికణాల్లోంచి భక్తులు జై వీరభద్రా..శరభ.. శరభ.. అంటూ నడుచుకుంటు వెళ్లారు. ఈ కార్యక్రమం గంటకుపైగా కొనసాగింది. కొత్తకొండ జాతర బ్రహ్మోత్సవాల్లో ప్రధాన ఘట్టమైన అగ్నిగుండాల కార్యక్రమం బంగీమఠం పరమేశ్వరయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉదయం 4 గంటల ప్రాంతం నుంచి బంగీమఠం పరమేశ్వరయ్య పర్యవేక్షణలో అగ్ని గుండాల కార్యక్రమం కొనసాగింది. భద్రకాళి సమేత వీరభద్రస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దక్ష యజ్ఞానికి ప్రతిరూపమైన అగ్నిగుండా కార్యక్రమానికి ముందుగా అగ్నిని ప్రతిష్ఠించారు. అగ్నిని శాంతింపచేసేందుకు స్వామివారి మూల మంత్రం జపించి అష్ట దిక్పాలకులను బంధించి ఆరాధన నిర్వహించారు. అగ్ని గుండాల్లో నడిచిన వారికి సుఖసంతోషాలతో ఉండడంతో పాటు శరీర బాధలు తొలిగిపోతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం. ఎల్కతుర్తి కాగా కొత్తకొండ శ్రీవీరభద్రస్వామి గ్రామ పర్యటన గురువారం రాత్రి జరిగింది. దీంతో జాతర బ్రహ్మోత్సవాలు ముగిశాయని ఆలయ ఈవో కిషన్‌రావు తెలిపారు.

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	సినీ ప్లానెట్ - కొంపల్లి
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఆర్.కె. - బంజారాహిల్స్	ఏషియన్ రాధిక - కాప్రా
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
గలేరియా - పంజాగుట్ట	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
ఐకాన్ - హైటెక్‌సిటీ	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	మిరాజ్ సినిమాస్ - చందానగర్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	లక్ష్మీనరసింహ - మియాపూర్
అట్రియమ్ - గచ్చిబౌలి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఎస్2 నోమ - మల్లాపూర్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	మూవీటైమ్ - అమీర్‌పేట
ఎం.పి మాల్ - కాచిగూడ	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
జిఎస్ఎమ్ - మదీనగూడ	టివోలి - సికింద్రాబాద్
నెక్లెస్ సత్య - కవాడిగూడ	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
మంజీరామాల్ - కూకట్‌పల్లి	షా షహెన్‌షా - చింతల్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్
మంత్రామాల్ - అత్తాపూర్	మూవీమ్యాక్స్ - మౌలాలి
సుధా - శాలిబండ	జె.పి.సినిమాస్ - చందానగర్

ఒకే రోజు వేర్వేరు కేసుల్లో నాలుగు తీర్పులు

- దాడి కేసులో నిందితుడికి మూడేళ్ల జైలు శిక్ష

సిరిసిల్ల క్రైం, జనవరి 18: సిరిసిల్ల జూనియర్ సివిల్ కోర్టులో ఒకే రోజు నాలుగు తీర్పు వెలువరించారు. ఇందులో భాగంగా దాడి కేసులో నిందితుడికి మూడు సంవత్సరాల జైలు శిక్ష , రూ. 5వేల జరిమానా విధిస్తూ సిరిసిల్ల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ప్రవీణ్ గురువారం తీర్పు ఇచ్చారు. ప్రాషిక్యూషన్ వివరాల ప్రకారం... కోనరావుపేట మండల కేంద్రానికి చెందిన రాస రాజు అదే గ్రామానికి చెందిన చల్ల రాజిరెడ్డికి రూ. 5వేల అప్పు ఇచ్చాడు. అప్పు ఇవ్వమని అడిగేందుకు ఆగస్టు 23, 2016న రాజిరెడ్డి వద్దకు వెళ్లిన బాధితుడి తండ్రి నారాయణరెడ్డిపై దాడి చేసి నెట్టివేయడంతో తీవ్రగాయాలయ్యాయి. ఈ సంఘటనపై బాధితుడు ఫిర్యాదు చేయగా రాజిరెడ్డిపై అప్పటి ఎస్‌ఐ రమేశ్‌నాయక్ కేసు నమోదుచేసి దర్యాప్తుచేసి కోర్టులో చార్జి షీట్ దాఖలు చేశాడు. ప్రాషిక్యూషన్ తరుపున పీపీ సందీప్ వాదించగా కోర్టు కానిస్టేబుల్ మోహన్ సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టారు. కేసు పూర్వాపరాలను పరిశీలించిన అనంతరం నేరం రుజువుకావడంతో మెజిస్ట్రేట్ నిందితుడికి మూడేళ్ల జైలు శిక్ష, రూ. 5వేల జరిమానా విధించారని ఎస్‌ఐ అంజనేయులు తెలిపారు.

● చైన్ స్నాచింగ్ కేసులో నిందితుడికి మూడేళ్ల జైలు..

చైన్ స్నాచింగ్ కేసులో నిందితుడికి మూడేళ్ల జైలు శిక్ష , రూ. 5వేల జరిమానా విధించారు. సిరిసిల్ల పట్టణంలో జనవరి 15, 2015న జరిగిన గంగమ్మ జాతరలో జాతరకు వెళ్లిన వీరవేణి లత మెడలో నుంచి నిందితుడు రెండున్నర పుస్తెలతాడు లాక్కొని పారిపోయాడు. ఈ సంఘటనపై బాధితురాలు ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్‌ఐ బాలకృష్ణ కేసు నమోదుచేసి గాలింపు చేపట్టగా అనుమానితుడైన అల్లెపు కృష్ణను పట్టుకొని రిమాండ్‌కు తరలించారు. అల్లెపు కృష్ణపై నేరం రుజువుకావడంతో మెజిస్ట్రేట్ అతడికి మూడేళ్ల జైలు శిక్ష, రూ. 5వేల జరిమానా విధించినట్లు సిరిసిల్ల టౌన్ సీఐ రఘుపతి తెలిపారు.

● లారీ డ్రైవర్‌కు రెండేళ్ల జైలు

రోడ్డు ప్రమాదం కేసులో లారీ డ్రైవర్ మడ్లోకర్ సంతోష్‌కు రెండేళ్ల జైలు శిక్ష, రూ. 14,500 జరిమానా విధించారు. జిల్లెల్లకు చెందిన ఆటో సిరిసిల్లకు ప్రయాణికులతో వెలుతుండగా తంగళ్లపల్లి వద్ద సిద్దిపేట వైపు అతివేగంగా వచ్చిన లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఒకరు మృతిచెందగా, మరికొందరు గాయాలపాలయ్యారు. బాధితుల ఫిర్యాదు మేరకు లారీ డ్రైవర్ సంతోష్‌పై కేసు నమోదుచేసి అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసులో అప్పటి సీఐ విజయ్‌కుమార్ విచారణ చేపట్టి కోర్టులో చార్జీ షీట్ దాఖలు చేశారు. మెజిస్ట్రేట్ నిందితుడికి రెండేళ్ల జైలు శిక్ష, రూ. 14,500 జరిమానా విధించారు.

● చీటింగ్ కేసులో మూడేళ్ల కఠిన శిక్ష

చీటింగ్ కేసులో నిందితుడైన సిరిసిల్లకు చెందిన కొండ రంజిత్‌కు మూడేళ్ల కఠిన కారాగార శిక్ష, రూ. 5వేల జరిమానా విధించారు. సిరిసిల్ల పట్టణంలోని చంద్రంపేటకు చెందిన రామకృష్ణ ఆర్టీసీ కొరియర్‌లో ఔట్‌సోర్సింగ్ వర్కర్‌గా పనిచేస్తుంటాడు. ఇతను విధుల్లో ఉండగా సెప్టెంబరు 5, 2023న కొరియర్‌లో లాట్ మొబైల్స్ నుంచి పార్సిల్ వచ్చిందని తప్పుడు సమాచారం ఇచ్చి నమ్మించిన రంజిత్ ఆ పార్సిల్‌ను తీసుకెళ్లాడు. కొంతసేపటికే ఆ పార్సిల్ రంజిత్‌ది కాదని ఆర్టీసీ కొరియర్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి రామకృష్ణకు సమాచారం రావడంతో వెంటనే మోసపోయానని తెలుసుకొని అతనిపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ ఫిర్యాదు మేరకు రంజిత్‌పై కేసు నమోదుచేసి అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించారు. కేసు పూర్వపరాలను పరిశీలించిన మెజిస్ట్రేట్ నిందితుడికి మూడేళ్ల కఠిన కారాగార జైలు శిక్ష, రూ. 5వేల జరిమానా విధించారని సిరిసిల్ల టౌన్ సీఐ రఘుపతి తెలిపారు.

కోళ్ల పందెం స్థావరంపై పోలీసుల దాడి



పోలీసులు అదుపులోకి తీసుకున్న నిందితులు

మల్లాపూర్, జనవరి, 18 : మల్లాపూర్ మండలంలోని ముత్యంపేట గ్రామ శివా రులో నిర్వహిస్తున్న కోళ్ల పందెం స్థావరంపై గురువారం పోలీసులు దాడి చేశారు. గ్రామ శివారులోని షుగర్ ఫ్యాక్టరీ సమీపంలో కోళ్ల పందాలను నిర్వహిస్తున్నట్లు అందిన సమాచారంతో సీఐ లక్ష్మీనారాయణ, ఎస్సై నవీన్‌కుమార్ సిబ్బందితో దాడి చేసినట్లు తెలిపారు. పందెం నిర్వహిస్తున్న ఐదుగురితో పాటు మూడు కోళ్ళు, రు. 4500లు, వారి ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పందెలాలో పాల్గొన్న మరి కొంత మంది పారిపోయినట్లు వారు తెలిపారు. పందెం నిర్వహిస్తున్న వారిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు వివరించారు.

హత్యాయత్నం కేసులో నిందితుడి అరెస్ట్

- రిమాండ్‌కు తరలించిన పోలీసులు

మెట్‌పల్లి రూరల్, జనవరి, 18 : మండలంలో ఓ వ్యక్తిపై దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడ్డ కేసులో నిందితుడిని అరెస్ట్ చేసినట్లు ఎస్సై చిరంజీవి గురువారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం..మండలంలోని కోండ్రికర్ల గ్రామానికి చెందిన మెండే రవిపై అదే గ్రామానికి చెందిన ఆకుల శ్రీనివాస్ ఈనెల 17న గ్రామంలో ఇనుప రాడుతో దాడికి పాల్పడడంతో రవి తీవ్రగాయాలపాలయ్యాడు. బాధితుడు తండ్రి మెండే చిన్నభూమయ్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా గురువారం మండలంలోని పెద్దాపూర్ గ్రామ ఎక్స్‌రోడ్‌లో నిందితుడు ఆకుల శ్రీనివాస్‌ను పట్టుకొని అరెస్టు చేశామని చెప్పారు. దాడికి ఉపయోగించిన ద్విచక్ర వాహనం, ఇనుప రాడును స్వాదీనం చేసుకొని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

రాయికల్, జనవరి 18: మండలంలోని కట్కాపూర్ గ్రామ శివారులోని మామిడి తోటలో గురువారం పేకాట ఆడుతున్న తొమ్మిది మందిని పట్టుకుని అరెస్టు చేసినట్లు ఎస్సై అజయ్ తెలిపారు. వారి వద్ద నుంచి రూ.7890 జప్తు చేసినట్లు వివరించారు. గ్రామాల్లో పేకాడుతున్నట్లు గుర్తిస్తే తమకు సమాచారం అందించాలని ఆయన ప్రజలను కోరారు.

డ్రంకెన్‌డ్రైవ్ కేసుల్లో ఏడుగురికి జైలు.. జరిమానా

కరీంనగర్ క్రైం, జనవరి 18: కరీంనగర్ పట్టణంలో మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడిన 24 మంది వాహనదారులను గురువారం కరీంనగర్ కరీంనగర్ మున్సిఫ్ మెజిస్ట్రేట్ ఎదుట హాజరు పరచగా మేజిస్ట్రేట్ ఇందులో నుంచి ఇద్దరు వ్యక్తులకు పది రోజుల జైలు శిక్ష, ఇద్దరు వ్యక్తులకు ఐదు రోజుల జైలు శిక్ష, ముగ్గురు వ్యక్తులకు మూడు రోజుల జైలు శిక్షతోపాటు మొత్తం 14 వేల రూపాయలు జరిమానా విధించారని ట్రాఫిక్ ఏసీపీ ఎండీ సర్వర్ తెలిపారు. మిగతా 17 మంది వాహనదారులకు జరిమానా విధించినట్లు తెలిపారు. ప్రతిరోజు కరీంనగర్ పట్టణంలో డ్రంకెన్ డ్రైవ్ స్పెషల్ డ్రైవ్ ఉంటాయని ఒకవేళ మద్యం సేవించి వాహనాలు నడిపినట్లయితే జైలు శిక్ష అనుభవించవలసి ఉంటుందని ఈ సందర్భంగా ఏసీపీ హెచ్చరించారు. ఇప్పటి వరకు ఈ ఏడాది 30 మంది వ్యక్తులకు జైలు శిక్ష పడిందని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి కావద్దని, అదేవిధంగా జైలు శిక్షకు గురి కావద్దని సూచిం చారు. జైలు శిక్ష పడిన వ్యక్తుల డ్రైవింగ్ లైసెన్స్‌లు కూడా సస్పెండ్ చేసేందుకు ఆర్టీఏ కార్యాలయానికి సిఫారసు చేయనున్నట్లు తెలిపారు.

ప్రైవేట్ పాఠశాలల బస్సుల ఫిట్‌నెస్ తనిఖీ చేయాలి

- ఎంవీఐకి ఏఐఎస్ఎఫ్ నాయకుల వినతి

హుజూరాబాద్, జనవరి 18: హుజూరాబాద్ నియోజకవర్గంలోని ప్రైవేట్ పాఠశాలలు, డిగ్రీ కళాశాలల బస్సుల ఫిట్‌నెస్‌ను తనిఖీ చేయాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గురువారం ఎంవీఐ ఠాకూర్‌సింగ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రామారపు వెంకటేష్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రైవేట్ పాఠశాలలు, డిగ్రీ కళాశాలల బస్సుల ఫిట్నెస్‌తో పాటు డ్రైవర్ల లైసెన్స్‌లను తనిఖీ చేయాలన్నారు. దాదాపుగా 30 బస్సులకు పైగా ఉన్నాయని చెప్పారు. అందులో ఫిట్‌నెస్ లేని బస్సులను గుర్తించి వాటిని సీజ్ చేసి ఆయా ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రాము, వేణుగోపాల్, కృష్ణ, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

అత్యధిక ఎంపీ స్థానాలు గెలువాలి

- ● మోదీ ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- ● 28న నిర్వహించే అమిత్‌షా సమ్మేళనానికి తరలిరావాలి
- ● ఎంపీ, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్



హాజరైన నాయకులు, కార్యకర్తలు

సిరిసిల్ల రూరల్, జనవరి 18: జరగబోయో పార్లమెంట్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి అత్యధిక స్థానాల్లో గెలిపిస్తే తెలంగాణకు కేంద్రం నుంచి అదనపు నిధులు తీసుకొస్తామని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్ తెలిపారు. సిరిసిల్ల పట్టణంలోని ఓ పంక్షన్‌హాల్‌లో గురువారం జరిగిన కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ సమావేశానికి బండి సంజయ్ హాజరై మాట్లాడారు. మోదీ ప్రభుత్వం చేసిన విజయాలతోపాటు అందించిన నిధుల వివరాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కరీంనగర్‌లో ఈనెల 28న జరిగే సమ్మేళనానికి కేంద్ర హోంమంత్రి అమిత్‌షా వస్తున్నారని సభను విజయవంతం చేయాలన్నారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజవర్గ పరిధిలోని క్రియశీల కార్యకర్తలతో నిర్వహించే ఈ సమ్మేళనంలో ఒక్కో పోలింగ్ బూత్ పరిధిలోని 20 మంది కార్యకర్తల చొప్పున పార్లమెంట్ పరిధిలో దాదాపు 40వేల మంది కార్యకర్తలు హాజరవుతారన్నారు. రాబోయో పార్లమెంట్ ఎన్నికలను పార్టీ నేతలకు సమాయాత్తం చేయడమే లక్ష్యంగా సమావేశాలను నిర్వహిస్తామన్నారు.న రాబోయే ఎన్నికల్లో తమకు అప్పగించిన గ్రామాల్లో బీజేపీ కార్యకర్తలను సమన్వయం చేయడంతోపాటు అత్యధిక ఓట్లు సాధించి గెలుపే లక్ష్యంగా చేసుకోని పనిచేయాలని కోరారు. కార్యకర్తల జోష్ చుశాక ఎంపీ ఎన్నికల్లో పోటీకి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు భయపడుతున్నాయని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని గెలిపించుకోవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. కేంద్రంలో మళ్లీ వచ్చేది మోదీ సర్కార్ అనే విషయం అందరికి తెలుసన్నారు. రాష్ట్రంలో బీజేపీ నుంచి అత్యధిక ఎంపీలు గెలిస్తే తెలంగాణకు అదనపు నిధులు వచ్చే అవకాశం ఉందన్నారు. కరీంనగర్ ఎంపీగా గెలుపొందిన తరువాత నియోజవర్గ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం నుంచి 10వేల కోట్ల నిధులను తీసుకొచ్చానన్నారు. కేంద్ర ప్రభుత్వం ఏ గ్రామానికి ఎన్ని నిధులు ఇచ్చిందనే పూర్తివివరాలను వెల్లడించడంతోపాటు అతి త్వరలో గ్రామగ్రామాన ఫ్లెక్సీలు, బోర్డులు ఏర్పాటు చేసి కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల నోళ్లు మూయిస్తానని తెలిపారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, జిల్లా ఇంచార్జ్ గంగాడి మోహన్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి బోమ్మ జయశ్రీ, రాష్ట్ర అధికార ప్రతినిధి రాణీరుద్రమరెడ్డి, రాష్ట్ర నాయకులు మీసాల చంద్రయ్య, క్రిష్టారెడ్డి, చెన్నమనేని వికాస్‌రావు, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, బాస సత్యనారాయణ, బోయిన్‌పల్లి ప్రవీణ్‌రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన గోపీ, మున్సిపల్ మాజీ చైర్మన్ అడెపు రవీందర్, పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు బర్కం వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీ బండి సంజయ్

ధర్మపురిలో వేద పారాయణం..వేద హవనం ప్రారంభం

ధర్మపురి, జనవరి 18: ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో సంపూర్ణ కృష్ణ యజుర్వేద క్రమ పారాయణం, సంపూర్ణ రుగ్వేద హవనం, సంపూర్ణ సామవేద పారాయణం కార్యక్రమాలు గురువారం ఘనంగా ప్రారంభం అయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రజలు సుభిక్షంగా ఉండి, సుపరిపాలన అందించాలని ధర్మపురి శ్రీ మఠం పీఠాధిపతి సచ్చితానంద సరస్వతి స్వామీజీ దివ్య ఆశీస్సులతో ఈ కార్యక్రమాలు ప్రారంభం అయ్యాయి. హైదరాబాద్ శ్రీ ప్రేమిక వరద, వేదపరిపాలన సభ ఆధ్వర్యంలో ప్రముఖ ఘనాపాఠి కేదారి ఆధ్వర్యంలో వారం రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమాల్లో భాగంగా మొదటి రోజు 21 మంది వేదపండితులు గణపతి పూజ, పుణ్యాహవచనం, అంకురార్పణ, రుత్వికరణ, దీక్షాధారణ, ప్రత్యేక పూజలు, పారాయణాలు, హోమాలు నిర్వహించారు. ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ సూచనల మేరకు ఆలయ వేదపండితులు, అర్చకులు, రినోవేషన్ కమిటీ సభ్యులు ఈ కార్యక్రమాలకు సహకారం అందించారు. అలాగే స్థానిక శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ మండపంలో కూడ వేదపండితులు పారాయణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్, ఆలయ వేదపండితులు బొజ్జ రమేష్‌శర్మ, ముత్యాలశర్మ, డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు ఇందారపు రామయ్య, దేవస్థానం మాజీ చైర్మన్ సంగనభట్ల దినేష్, కౌన్సిలర్ జక్కు పద్మ-రవీందర్, ఆలయ సూపరింటెండెంట్ ద్యావళ్ల కిరణ్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్ పాల్గొన్నారు.



వేద పారాయణం చేస్తున్న సిబ్బంది

అనుమతులు లేకుండా ధర్నా చేసిన లారీ డ్రైవర్లపై కేసు నమోదు

హుజూరాబాద్, జనవరి 18: హుజూరాబాద్ పట్టణ శివారులో ఎలాంటి పోలీసుల అనుమతులు లేకుండా ధర్నా, రాస్తారోకో నిర్వహించినందుకు గాను పది మంది లారీ డ్రైవర్లపై గురువారం కేసు నమోదు చేసినట్లు ఏసీపీ జీవన్‌రెడ్డి తెలిపారు. హిట్ అండ్ రన్ పేరు మీద లారీ డ్రైవర్లు రోడ్డుపైకి వచ్చి ధర్నా చేసి ప్రజలను ఇబ్బందులకు గురి చేసినందుకు వీరిపై కేసు నమోదు చేసినట్లు వివరించారు. కేసు నమోదైన వారిలో ఏ రవి, వి కోటేశ్వర్‌రావు, పి రాంప్రసాద్, ఎండీ మాజీత్, జాబీద్, సాజిత్, రషీద్, మోహన్, అన్వర్, అహ్మద్ ఉన్నారు. ఏసీపీ వెంట సీఐ బొల్లం రమేశ్ ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి



కొమురుమల్లు(ఫైల్)

చిగురుమామిడి, జనవరి 18: మండలంలోని ఉల్లంపల్లి-బొమ్మనపల్లి గ్రామాల సరిహద్దులో గురువారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో బొమ్మనపల్లి గ్రామానికి చెందిన మేడుదుల కొమురుమల్లు(52) అనే వ్యక్తి మృతి చెందాడు. ఎస్సై బండి రాజేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. బొమ్మనపల్లి గ్రామానికి చెందిన మేడుదుల కొమురుమల్లు అనే వ్యక్తి ఉదయం తన వ్యవసాయ బావి వద్దకు వెళ్లాడు. పనులు ముగించుకొని తన మోపెడ్ (టీఎస్02ఎఫ్ఎచ్4894)పై ఇంటికి తిరిగి వస్తున్నాడు. ఈ క్రమంలో హుస్నాబాద్ నుంచి బొమ్మనపల్లి వైపు వెళ్తున్న గూడ్స్ వ్యాన్(టీఎస్ 24టిఎ1674) అతి వేగంతో మోపెడ్‌ను ఢీకొట్టింది. కింద పడిన కొమురుమల్లు తీవ్ర గాయాలతో ప్రమాద స్థలంలోనే మృతి చెందాడు. వ్యాన్ డ్రైవర్ మారుపాక రాజశేఖర్ నిర్లక్ష్యం, అతివేగంతో రావడం వల్లనే ప్రమాదం జరిగిందని కొమురుమల్లు భార్య కొమురవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమెదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

కేజ్‌వీల్ కింద పడి బాలుడి మృతి



జీవన్(ఫైల్)

బీర్‌పూర్, జనవరి 18: జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలోని చిత్రవేణిగూడానికి చెందిన చిక్రం జీవన్(12)అనే బాలుడు కేజ్‌వీల్ ట్రాక్టర్ కిందపడి గురువారం మృతి చెందాడు. ఏఎస్ఐ గజేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. జీవన్ గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్నాడు. గురువారం జీవన్ సైకిల్‌పై రోడ్డువైపు వస్తున్నాడు. అదే సమయంలో గ్రామానికి చెం దిన మెస్రం సురేందర్‌కు చెందిన (టీఎస్21ఎం4249) నంబర్ గల ట్రాక్టర్‌ను డ్రైవర్ అతి వేగంగా నడుపుతూ పొలంలో పనులు ముగించుకుని వస్తున్నాడు. ఈ క్రమంలో హనుమాన్ ఆలయం వద్ద ఎదురుగా వచ్చిన జీవన్ కేజ్‌వీల్‌కు తగిలి కిందపడడంతో తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. జీవన్ తండ్రి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రూ.6,700 పలికిన పత్తి ధర

జమ్మికుంట, జనవరి 18: జమ్మికుంట వ్యవసాయ మార్కెట్లో క్వింటాల్ పత్తి ధర 6,700 రూపాయలు పలికింది. గురువారం మార్కెట్ యార్డుకు 52మంది రైతులు 534క్వింటాళ్లు విడి పత్తి, నలుగురు రైతులు ఐదు క్వింటాళ్లు గోనె సంచుల్లో విక్రయానికి తీసుకు వచ్చారు. ప్రైవేట్ ట్రేడర్స్ బహిరంగ వేలం పాట ద్వారా గరిష్ఠ ధర 6,700, కనిష్ఠ ధర 5, 300 రూపాయలు చెల్లించి పత్తి కొనుగోళ్లు చేపట్టారు. కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) 920క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేసింది.

ఎక్సైజ్‌టాస్క్‌ఫోర్స్ దాడుల్లో నాటు సారా పట్టివేత

కరీంనగర్ క్రైం/ఇల్లందకుంట, జనవరి 18: ఇల్లందకుంట మండలం సిరిసేడు గ్రామ శివారులో గురువారం జిల్లా ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ సీఐ కె నాగేశ్వరరావు ఆధ్వర్యంలో దాడులు నిర్వహించగా 20 లీటర్ల నాటుసారా పట్టుబడింది. సిరిసేడు గ్రామానికి చెందిన దుగ్యాల పరమేశ్ వద్ద నుంచి 20 లీటర్ల సారా స్వాధీనం చేసుకుని, నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు సీఐ నాగేశ్వర్‌రావు తెలిపారు. 375 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేశామని తెలిపారు. నిందితుడు పరమేష్ పరారీలో ఉన్నట్లు తెలిపారు. దాడుల్లో ఎస్సై శ్రీనివాస్, హెడ్‌కానిస్టేబుల్ మోసిన్, కానిస్టేబుళ్లు కుమార్ యాదవ్, ఖాసింబి, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి అల్పాహార విందులో జగిత్యాల వాసి

ఆంధ్రజ్యోతి గల్ఫ్ ప్రతినిధి, జనవరి 18: విదేశి పర్యటనలో ముఖ్యమంత్రి అల్పాహార విందులో జగిత్యాల వాసి పాల్గొన్నారు. ముఖ్యమంత్రి ఎ రేవంత్‌రెడ్డి తన తొలి అధికారిక విదేశీ పర్యటన కోసం దావోస్, స్విట్జర్లాండ్‌కు వెళ్లగా అక్కడ ఆయనకు ఘనంగా స్వాగతం పలికి తెలుగు ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసిన వారిలో జగిత్యాల పట్టణ వాసి ఒకరు ప్రముఖ పాత్ర వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన స్విట్జర్లాండ్ పర్యటన ముగించుకొని బయలుదేరక ముందు గురువారం ఉదయం ఎంపిక చేసిన కొందరు ప్రముఖులకు అల్పాహార విందు ఏర్పాటు చేశారు. అందులో మోహమ్మద్ ఇమ్రాన్ ఒకరు. ముఖ్యమంత్రి బృందం స్విస్‌కు వచ్చి తిరిగి వెళ్లే వరకు వెంటే ఉన్న స్థానిక తెలుగు వారిలో ఆయన కూడ ఉన్నారు.పట్టణంలోని ఖిలాగడ్డ ప్రాంతానికి చెందిన మోహమ్మద్ ఇమ్రాన్ కుటుంబ సమేతంగా స్విట్జర్లాండ్‌లో స్థిరపడ్డారు. ప్రపంచ ఆర్థిక రాజధానిగా భావించె జురిక్ నగరంలో నివసించె ఆయన తన మాతృభూమిను మరిచిపోలేదు. గల్ఫ్, స్వదేశం నుంచి స్విట్జర్లాండ్‌కు వచ్చే వారితో ఆత్మీయగా కలిసే ఆయన నగర భారతీయ ప్రముఖులలో ఒకరు. స్విట్జర్లాండ్ పర్యటనలో ఉన్న జగిత్యాలకు చెందిన మంద భీంరెడ్డిని కూడా ఆయన సాదారంగా స్వాగతం పలికారు.

భక్తుల కోసం చలువ పందిళ్ల ఏర్పాటు



ఆలయ ఆవరణలో చలువ పందిళ్లు వేస్తున్న సిబ్బంది

వేములవాడ జనవరి 18: వేములవాడ రాజరాజేశ్వర స్వామి వారి దర్శనం కోసం వచ్చే భక్తుల సౌకర్యార్థం ఆలయ అధికారులు చలువ పందిల్ల ఏర్పాటు ప్రారంభించారు. మేడారం సమ్మక్క సారక్క జాతరకు వెళ్లడానికి ముందు ఆనవాయితీ ప్రకారం రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకునే క్రమంలో వేలాదిమంది భక్తులు ప్రతినిత్యం వేములవాడకు తరలివస్తున్నారు. దీనికి తోడు మహాశివరాత్రి ఉత్సవాలు సమీపిస్తుండడంతో ఆలయ అధికారులు చలువ పందిల్ల ఏర్పాటుపై దృష్టి సారించారు. ఆలయ ఈవో కార్యాలయం, ఆలయ పరిసరాలతో పాటు పలు ప్రాంతాల్లో చలువ పందిళ్లు ఏర్పాటు చేస్తున్నారు. పగటిపూట ఎండ తీవ్రత పెరుగుతున్న క్రమంలో భక్తులు ఇబ్బందులకు గురికాకుండా చూడడానికి చలువ పందిళ్లు ఏర్పాటు చేస్తున్నామని ఆలయ డీఈ రఘునందన్ తెలిపారు. వచ్చే వేసవికాలం ముగిసే వరకు చలువ పందిళ్లు ఉంటాయని ఆయన వివరించారు.

● ప్రత్యేక లడ్డు కౌంటర్ల ఏర్పాటుకు..

మహాశివరాత్రి జాతర సందర్భంగా వేములవాడకు వచ్చే భక్తుల కోసం ప్రత్యేక లడ్డు కౌంటర్ల ఏర్పాటుపై రాజరాజేశ్వర స్వామి వారి దేవస్థానం అధికారులు దృష్టి సారించారు. మహాశివరాత్రి జాతర జరిగే మూడు రోజుల పాటు భక్తులు ఆలయం పడమర వైపులోని మహిషాసుర మర్దిని ఆలయం ముందు నుంచి దక్షిణం వైపు ద్వారం నుంచి బయటకు వెళ్తుంటారు. దక్షిణ వైపు ద్వారం పక్కనే గతంలో ఆంధ్రా బ్యాంకు ఉన్న భవనంలో లడ్డు కౌంటర్లు ఏర్పాటు చేసేవారు. ఇక్కడ లడ్డు కౌంటర్లు ఏర్పాటుపై పోలీసు అధికారులు అభ్యంతరం వ్యక్తం చేయడం, భక్తులు త్వరగా బయటకు వెళ్లడానికి ఇబ్బందులు ఏర్పడడంతో ఆరుబయట స్థలంలో లడ్డు కౌంటర్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు రాజేశ్వరపురం చివరి భాగంలోని జనరేటర్ షెడ్డు సమీపంలో కొత్తగా నిర్మించిన షెడ్డులో లడ్డు కౌంటర్ల ఏర్పాటుకు చర్యలు ప్రారంభించారు. ఈ మేరకు ఆలయ డీఈ రఘునందన్, ఇంజనీరింగ్ విభాగం సిబ్బంది రామకిషన్‌రావు, నాగరాజు గురువారం ఏర్పాట్లు పరిశీలించారు.



లడ్డు కౌంటర్లు ఏర్పాటుకు స్థలం పరిశీలిస్తున్న అధికారులు

‘సమ్మక్క సారలమ్మ’ జాతరకు ఏర్పాట్లు

- ● ఉమ్మడి జిల్లాలో 50కిపైగా ప్రాంతాల్లో నిర్వహణ
- ● 32 చోట్ల దేవాదాయశాఖ పర్యవేక్షణలో పనులు
- ● భక్తులకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు



గోదావరిఖనిలో జాతర ఏర్పాట్లను పరిశీలిస్తున్న నిర్వాహకులు

కరీంనగర్ కల్చరల్, జనవరి 18: సమ్మక్క సారలమ్మ జాతరకు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. జాతర మేడారంతో పాటు ఆయా ప్రాంతాల్లో నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. జాతరలు దేవాదాయశాఖతోపాటు ఆయా జాతర కమిటీలు, నిర్వాహకుల ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 21వ తేదీ నుంచి 24 వరకు జాతర కొనసాగనుంది. ఉమ్మడి జిల్లాలో దాదాపు 50కి పైగా ప్రదేశాల్లో, దేవాదాయశాఖ ఆధ్వర్యంలో 32 చోట్ల జాతర జరగనుంది. దేవాదాయశాఖ, జాతర కమిటీలు, ఇతర శాఖల అధికారుల సహకారంతో భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యాలు కల్పిస్తున్నారు. అధికారులు, ఉత్సవ కమిటీల బాధ్యులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. కరీంనగర్, పెద్దపల్లి జిల్లా కలెక్టర్లు దేవాదాయశాఖ అధికారులతో కలసి ఈ నెల 8, 9 తేదీల్లో విడివిడిగా సమావేశం నిర్వహించారు. ఏసీ కార్యాలయంలో ఏసీ చంద్రశేఖర్ రోజువారీ సమీక్షా సమావేశం నిర్వహిస్తున్నారు. తాగు నీరు, వైద్యం, స్నానాలకు వాటర్ ట్యాంకులు, షవర్లు, మరుగుదొడ్లు, హెల్ప్‌డెస్క్, కంట్రోల్‌రూంలు, పార్కింగ్ స్థలాలు, పందిళ్ళు, టెంట్లు, సీసీ కెమరాలు, వీఐపీ, స్పెషల్, ధర్మదర్శనంకోసం బారికేడ్లు, క్యూలైన్‌లు, ఈతగాళ్ళు, శానిటేషన్, మాస్కులు, సానిటైజర్లు, పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ప్రోటోకాల్ ప్రకారం ప్రజాప్రతినిదులు, నాయకులు, అధికారులకు ఆహ్వానం, ముందస్తు బడ్జెట్, టెండర్లు, వేలములు, హుండీలు, సీళ్ళు, భద్రత, సిబ్బంది, డిప్యుటేషన్ విషయాల్లో జాగ్రత్తగా వ్యవహరించాలని అధికారులు ఆదేశించారు. జాతర ప్రదేశాల సమీపంలో ఉన్న కాలువలు, జలాశయాలు కూడా స్నానాలకు ఉపయుక్తం కానున్నాయి. ఆయా ప్రాంతాలకు ఆర్టీసీ బస్సులను నడుపనుంది. అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసు, అగ్నిమాపక శాఖలు అప్రమత్తమౌతున్నాయి. ఇప్పటికే గత 10 రోజుల నుంచి భక్తులు మొక్కులు ప్రారంభించారు.

● ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా..

కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో జాతరకు బాధ్యలను నియమించారు. హుస్నాబాద్, జూపాక, మల్యాల, తనుగుల, వావిలాల ప్రాంతాలకు కె సుధాకర్ (9866440753), రేకుర్తిలో ఎ మారుతి (9441641455), చింతకుంట, కొండపల్కల, కొత్తపల్లి ప్రాంతాలకు ఎన్ అనిల్‌కుమార్ (9966881034), కేశవపట్నం, సైదాపూర్ ప్రాంతాలకు డీవీ మారుతిరావు (9490444006), వీణవంక, కేశవాపూర్, చల్లూరు, కోరుకల్, దేవంపల్లి ప్రాంతాలకు ఎన్ శ్రీనివాస్ (9290614694), వి వెంకన్న (9440026387) ఉన్నారు. ఆయా ప్రాంతాలకు అదనపు ఇన్‌చార్జిగా ఎండోమెంట్ ఇన్స్‌పెక్టర్ పి సత్యనారాయణ (9441641967) వ్యవహరించనున్నారు. జగిత్యాల జిల్లాలో ఒకే జాతర స్థలమైన ధర్మపురిలో డి కిరణ్ ఫెస్టివల్ ఆఫీసర్‌గా వ్యవహరించనున్నారు. పెద్దపల్లి జిల్లాలో కొలనూర్, కొదురుపాక, మీర్జంపేట, హనుమంతునిపేట, పెగడపల్లి, మడక, తొగర్రాయి ప్రాంతాలకు బి సదయ్య (8523847918), నీరుకుల్ల, ఎలిగేడు, గర్రెపల్లి, తెలుకుంట ప్రాంతాలకు ఎం శంకరయ్య (9848206779), గోదావరిఖని, గుండారం, ఈసలతక్కల్లపల్లి ప్రాంతాలకు కె కాంతారెడ్డి (9963153379), గోయల్‌వాడకు కె రాజ్‌కుమార్ (9010005788) అధికారులుగా, అదనపు ఇన్‌చార్జిగా ఎండోమెంట్ ఇన్స్‌పెక్టర్ ఆర్ సుజాత వ్యవహరించనున్నారు.

● 35 లక్షల మంది..

రెండేళ్ల క్రితం ఉమ్మడి జిల్లాలో దేవాదాయశాఖ ఆధ్వర్యంలో జరిగిన జాతరలలో సుమారు 12 లక్షల మంది అమ్మవార్లను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ యేడు దాదాపు 15 లక్షల మందికి పైగా భక్తులు దర్శించుకునే అవకాశాలున్నాయని అధికారులు చెబుతున్నారు. మేడారంతో పాటు మిగతా ప్రాంతాలకు మరో 35 లక్షల మందికి వెళ్లే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికే వేలకొలదిలో మేడారం వెళ్లి మొక్కులు చెల్లించుకుంటున్నారు. వారంతా స్థానికంగా జరిగే జాతరల వద్ద మరోమారు మొక్కులు తీర్చుకునేందుకు సిద్ధమవుతున్నారు. జాతరలో ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్లు, ఈవోలు, మేనేజర్లు, సిబ్బంది శాఖ తరఫున సేవలందించనున్నారు.

జాతరకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు..



గతంలో జరిగిన అసౌకర్యాలు పునరావృతం కాకుండా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వివిధ శాఖలు, స్వచ్ఛందసంస్థల సహకారంతో పూర్తి స్థాయిలో ఏర్పాట్లను చేసున్నాం. ఆయా ప్రాంతాల్లో ఇన్‌చార్జిలను నియమించాం. జాతర ప్రారంభానికి 48 గంటల ముందు నుంచే అధికారులు విధులు నిర్వహిస్తారు. అన్ని శాఖల అధికారులకు, సిబ్బందికి భక్తులు సహకరించి ప్రశాంతంగా మొక్కులు చెల్లించుకోవాలి.

- చంద్రశేఖర్, దేవాదాయశాఖ ఉమ్మడి జిల్లా సహాయ కమిషనర్

బీ పవర్‌హౌస్‌ను 500మెగావాట్లకు విస్తరించండి

- టీఎస్ జెన్‌కో డైరెక్టర్‌ను కోరిన ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్



టీఎస్‌జెన్‌కో డైరెక్టర్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్

గోదావరిఖని, జనవరి 18:మాంచెస్టర్ ఆఫ్ ఇండియాగా పేరు పొందిన రామగుండం పారిశ్రామిక ప్రాంతం చీకటి మయంగా మారుతుందని, రామగుండంలోని టీఎస్‌జెన్‌కో 62.5మెగావాట్ల విద్యుత్ కేంద్రాన్ని 500మెగావాట్లకు విస్తరించాలని టీఎస్‌జెన్‌కో డైరెక్టర్ అజయ్‌ని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ కోరారు. గురువారం హైదరాబాద్‌లోని ఆయన కార్యాలయంలో కలిసి జెన్‌కోను మూసివేస్తే రామగుండం చీకటి మయం అవుతుందని, సహజ వనరులున్న రామగుండంలో పవర్ ప్రాజెక్టు పెట్టకుండా నీరు, బొగ్గు లేని ప్రాంతాల్లో పవర్ ప్రాజెక్టులు నెలకొల్పుతున్నారని, ప్రస్తుతం ఉన్న బీ జెన్‌కోను 500మెగావాట్లకు విస్తరిస్తే స్థానికులకు ఉద్యోగాలు లభిస్తాయన్నారు. విస్తరణ పనులకు కావాల్సిన అనుమతులు కానీ, ఇతర ఏ అవసరాలకు కానీ తన సహాయ సహకారాలు ఉంటాయని చెప్పారు. ఎమ్మెల్యే వెంట మారెల్లి రాజిరెడ్డి ఉన్నారు.

28న ఆటో డ్రైవర్స్, ఓనర్స్ ఎన్నికలు

కళ్యాణ్‌నగర్, జనవరి 18: రామగుండం కార్పొరేషన్ ఏరియా ఆటో డ్రైవర్స్, ఓనర్స్ ఎన్నికలు ఈనెల 28న నిర్వహించనున్నట్టు యూనియన్ ప్రధాన కార్యదర్శి ఈర్ల ఐలయ్య చెప్పారు. గురువారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్పొరేషన్‌లో 39 అడ్డాలకు సంబంధించిన ఎన్నికలు నిర్వహించనున్నట్టు, ఈ నెల 20న నామినేషన్ పత్రాల పంపిణీ, 21 నుంచి 22వరకు నామినేషన్ల స్వీకరణ, 23న నామినేషన్ల పరిశీలన, 24న నామినేషన్ల ఉప సంహరణ, 25న గుర్తుల కేటాయింపు, 28న ఎన్నికలు నిర్వహించి అనంతరం ఓట్ల లెక్కింపు నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు.

పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

ఎలిగేడు, జనవరి 18 : మండల కేంద్రంలో గురువారం పీఆర్‌టీయూ-టీఎస్ క్యాలెండర్‌ను మండల శాఖ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బొల్లం ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి ప్రసాద్, అసోసియేట్ అధ్యక్షుడు జడల సత్యనారాయణ, కాంప్లెక్స్ హెచ్‌ఎం గండ్ర దేవేందర్ రావు, ఉపాధ్యాయులు గంగరెడ్డి, లావణ్య, జ్ఞానేశ్వర్ పాల్గొన్నారు.

మైనార్టీ గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

పెద్దపల్లి కల్చరల్, జనవరి 18: పెద్దపల్లిలోని రంగంపల్లిలో గల మైనార్టీ గురుకుల విద్యాలయం బాలికలు1లో, కరీంనగర్ మండలం ఇరుకుల్లలో గల బాలుర 2 విద్యాలయంలో 5వ తరగతి, ఇంటర్‌లో ప్రవేశాల కోసం దరఖాస్తులను ఈనెల 19 నుంచి ఫిబ్రవరి 6వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాళ్లు ఐ భాగ్యలక్ష్మి, డాక్టర్ నాజీమా ఫాతిమాలు వేర్వేరు ప్రకటనల్లో కోరారు. రంగంపల్లి, కరీంనగర్ ఇరుకుల్ల గురుకుల్లాల్లో ఇంటర్‌లో సీఈసీ, ఎంఈసీ కోర్సులకు ప్రస్తుతం 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులని, 5వ తరగతి ప్రవేశాల కోసం ఏదైనా గుర్తింపు పొందిన పాఠశాలల్లో 4వ తరగతి చదువుతున్న డే విద్యార్థులు, 6,7,8వ తరగతుల్లో మిగిలిన సీట్ల భర్తీకై కేవలం మైనార్టీ విద్యార్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాళ్లు కోరారు. వివరాలకు సెల్ నంబర్లు 7331170848 రంగంపల్లి, 79950 57953 ఇరుకుల్ల సంప్రదించాలన్నారు.

కోల్‌సిటీటౌన్, జనవరి 18: ఎఫ్‌సీఐ గౌతమినగర్‌లోని మైనార్టీ గురుకుల జూనియర్ బాలుర కళాశాలలో 2024-25 విద్యాసంవత్సరానికి గాను అర్హత కలిగిన వారు దరఖాస్తులు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ మీర్జా సిరాజ్‌బేగ్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం 10వతరగతి చదువుతున్న మైనార్టీ, మైనార్టీయేతర విద్యార్థులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని పేర్కొన్నారు. ఎంపీసీలో మైనార్టీలకు 30, మైనార్టీ యేతరులకు 10, బైపీసీలో మైనార్టీలకు 30, మైనార్టీ యేతరులకు 10సీట్లు ఖాళీలు ఉన్నట్లు పేర్కొన్నారు. దరఖాస్తు కోసం పాస్‌పోర్ట్ సైజ్ ఫొటో, విద్యార్థి సంతకం, ఆధార్‌కార్డు జిరాక్స్, ప్రస్తుతం చదువుతున్న తరగతి వివరాలు అవసరమన్నారు. వివరాలకు కళాశాలలో నేరుగా, లేదా సెల్ 9948978628, 9949258084, 9849985859 నంబర్‌ల్లో సంప్రదించాలని కోరారు.

మంథని, జనవరి 18: స్థానిక మైనార్టీ గురుకుల పాఠశాలలో 5 తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ కైలాస స్వప్న గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 6,7 తరగతుల్లో మిగిలిన ఖాళీలలో మైనార్టీ విద్యార్థులకు మాత్రమే అవకాశం కల్పిస్తామని ఆమె పేర్కొన్నారు. ముందుగా దరఖాస్తు చేసుకున్న వారికి క్రమ పద్ధతిలో సీట్లు కేటాయిస్తామని ఇతరులకు లక్కీ డ్రా ద్వారా సీట్లు కేటాయించనున్నట్లు ఆమె పేర్కొన్నారు. వివరాలకు 7995057944లో సంప్రదించాలన్నారు.

21న తెలంగాణ జన సమితి రాష్ట్ర సదస్సు

సుభాష్‌నగర్, జనవరి 18: రాష్ట్ర విభజన హామీల అమలు, కేంద్ర ప్రభుత్వ వివక్షతపై తెలంగాణ జన సమితి రూపొందించిన రాష్ట్ర సదస్సు పోస్టర్‌ను సమితి రాష్ట్ర నాయకుడు నరహరి జగ్గారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి, కరీంనగర్ ఉద్యమకారుల ఫోరం చైర్మన్ కుమారస్వామి, సతీష్ మాట్లాడుతూ వందలాది మంది బలిదానాలలో సీమాంధ్ర పెట్టుబడి దారుల కబంద హస్తాల నుంచి భౌగోళిక తెలంగాణ సాధించుకున్నామన్నారు. తెలంగాణ జన సమితి ఆధ్వర్యంలో ఈ నెల 21న తలపెట్టిన రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యువజన సమితి జిల్లా నాయకులు తీర్దాల కుమార్, వెంకన్న, సంజీవ్, మొగిలి మల్లేశం పాల్గొన్నారు.

స్పోర్ట్స్ మీట్ ప్రారంభం

కరీంనగర్ స్పోర్ట్స్, జనవరి 18: నగరంలోని వాణీనికేతన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో గురువారం స్పోర్ట్స్ మీట్-2014 ఘనంగా ప్రారంభమైంది. విద్యాసంస్థల డైరెక్టర్ రేణుక జ్యోతి వెలిగించి, పావురాలను ఎగురవేసి వేడుకలను ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు అన్ని రంగాల్లో పోటీలు నిర్వహిస్తామన్నారు. విద్యార్థుల యోగాసనాలు, డంబుల్ డాన్స్ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ హెచ్‌ఎం హన్మంతరావు, పీఈటి అంజయ్య, ప్రిన్సిపల్ ప్రశాంత్, కిడ్స్ కేర్ ఇన్‌చార్జి జేసన్ పాల్గొన్నారు.

ఎన్టీఆర్‌కు ఘన నివాళులు



పెద్దపల్లిలో నివాళులర్పిస్తున్న నాయకులు



గోదావరిఖనిలో నివాళులర్పిస్తున్న నాయకులు

పెద్దపల్లి కల్చరల్, జనవరి 18 : తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు స్వర్గీయ నందమూరి తారకరామారావు వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రంలో అయ్యప్ప టెంపుల్ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అరించారు. పార్టీ జిల్లా మాజీ అధ్యక్షుడు అక్కపాక తిరుపతి, నందమూరి అభిమాన సంఘం జిల్లా అధ్యక్షుడు ఉప్పు రాజు, అక్కపాక తిరుపతి, సారయ్యగౌడ్ , ఎల్ రాజయ్య, గంట రాములు, సయ్యద్ మస్రత్, బొడ్డుపల్లి శీను, భూతగడ్డ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

మంథని జనవరి 18: ఎన్టీఆర్‌వర్ధంతి సందర్భంగా మంథనిలో ఆయన విగ్రహానికి తెలుగుదేశం పార్టీ పక్షాన గురువారం ఘన నివాళులు అర్పించారు. అనంతరం చౌరస్తాలో పండ్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో మంథని నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ అందె భాస్కరాచారి, నాయకులు మ్యాదరబోయిన ఓదెలు, కంటిపూడి రామకృష్ణ, వేల్పుల నారాయణ, చీర్ల మల్లారెడ్డిలు పాల్గొన్నారు.

కళ్యాణ్‌నగర్, జనవరి 18: బడుగు, బలహీనవర్గాల సంక్షేమం కోసం ఎన్‌టీఆర్ ఎనలేని కృషి చేశారని టీడీపీ రామగుండం ఇన్‌చార్జి పెద్దపల్లి సత్యనారాయణ అన్నారు. గురువారం ఎన్‌టీఆర్ వర్ధంతి సందర్భంగా గోదావరిఖని గాంధీనగర్‌లోని టీఎన్‌టీయూసీ కార్యాలయంలో ఎన్‌టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గోదావరిఖని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోటగిరి పాపయ్య, సంగెపు రాజు, అనుమ రాయమల్లు, నగునూరి రాజయ్య, గుండబోయిన ఓదెలు, రాజు, కంది చంద్రయ్య, స్వామి, విక్రమ్, నర్సింగ్, నర్సయ్య, రాజేందర్, నారాయణ పాల్గొన్నారు.

కోల్‌సిటీటౌన్, జనవరి 18: టీడీపీ పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు వర్ధంతి కార్యక్రమాలు గురువారం గోదావరిఖనిలో ఘనంగా నిర్వహించారు. స్థానిక గాంధీనగర్‌లోని పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కార్యదర్శి నిమ్మకాయల ఏడుకొండలు ఆధ్వర్యంలో ఎన్‌టీఆర్ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం రామగుండంలోని తబితా ఆశ్రమంలో అనాథ పిల్లలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో నల్ల రవీందర్, ముదిగంటి దామోదర్‌రెడ్డి, స్వరాజ్యం, బరిగెల కళావతి, చిట్యాల అశ్విని, మాటేటి లక్ష్మి, రాజేశ్వరి, కంది చంద్రయ్య, రాజనర్సు, రాజలింగు, మల్లయ్య, శ్రీనివాస్, సంతోష్ పాల్గొన్నారు.



మంథనిలో నివాళులర్పిస్తున్న టీడీపీ నేతలు

ప్రమాదకరంగా రోడ్డుపై గుంత..



రోడ్డుపై ఏర్పడిన గుంత

ధర్మారం, జనవరి 18: మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్‌స్టేషన్ సమీపంలోగల దళిత కాలనీ ఎదురుగా రోడ్డుపై పెద్ద గుంతగా ఏర్పడింది. గత నెలలో రోడ్డు విస్తరణ సమయంలో మిషన్ భగీరథ పైపులు పగిలిపోయాయి. అధికారులు స్పందించి రోడ్డును తవ్వించి పైపు లను మరమ్మతు చేయించారు. కానీ రోడ్డుపై తారు తొలగించి నెల రోజులు దాటినా, రోడ్డుపై గుంతను పట్టించుకునే వారే కరువయ్యారు. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి సమయం లో ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ప్రమాదభరితంగా ఉన్న ఈ రోడ్డుపై ఏర్పడిన గుంతను మరమ్మతులు చేపట్టేందుకు ఆర్‌అండ్‌బీ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా సంబంధి త జిల్లా అధికారులు స్పందించి దెబ్బతిన్న రోడ్డుకు మరమ్మతు లు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

అలంకారప్రాయంగా సెగ్రిగేషన్ షెడ్లు..

- పట్టించుకోని అధికారులు

పెద్దపల్లి రూరల్, జనవరి 18 : గ్రామాల్లో గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన సెగ్రిగేషన్ షెడ్లు అలంకారప్రాయంగా మారాయి. మండలంలోని 30 గ్రామ పంచాయతీల్లో 30 డంపింగ్ యార్డులు నిర్మించారు. ప్రతిరోజు గ్రామాల్లో సేకరించిన చెత్తను కంపోస్టు షెడ్లకు తరలించి తడి, పొడి చెత్తను వేరుచేసి ఎరువు తయారుచేయాలి ఉంది. అయితే ఆ దిశగా ప్రస్తుతం చర్యలు చేపట్టడం లేదు. కొన్ని గ్రామపంచాయతీల్లో చెత్తను కూడా సేకరించడం లేదని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. కంపోస్టు షెడ్లు నిర్మించి మొదట్లో కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రతి మండలంలోని అన్ని గ్రామపంచాయతీల కార్యదర్శులు, సర్పంచ్‌లకు వర్మీ కంపోస్టు తయారీపై అవగాహన కల్పించారు. ప్రస్తుతం డంపింగ్ యార్డుల నిర్వహణ సరిగా లేదని, సెగ్రిగేషన్ షెడ్లు మందుబాబులకు అడ్డాలుగా మారాయని ప్రజలు పేర్కొంటున్నారు. గ్రామ శివారులో షెడ్లను నిర్మించడంతో రాత్రి వేళల్లో మందుబాబులు అడ్డాలుగా మారాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వర్మీ కంపోస్టు ఎరువుల తయారీకి చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



పెద్దబొంకూర్‌లోని సెగ్రిగేషన్ షెడ్డు

డంప్ యార్డు స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్

కోల్‌సిటీ, జనవరి 18: రామగుండం నగరపాలక సంస్థకు సుందిళ్ల గ్రామ శివారులో కేటాయించిన డంపుయార్డు స్థలాన్ని గురువారం కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ పరిశీలించారు. డంపుయార్డు చుట్టూ ప్రహరి, తడి, పొడిచెత్త షెడ్ల ఏర్పాటు, అప్రోచ్ రోడ్డు, గ్రీనరీ ప్లాంటేషన్‌కు ప్రతిపాదన చేయాలన్నారు. వెంటనే పనులు ప్రారంభించేలా ఆమోదం తీసుకోవాలని సూచించారు.

ఆయన వెంట నగర కమిషనర్ నాగేశ్వర్, ఎస్ఈ చిన్నారావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్, తహసీల్దార్ కుమార స్వామి ఉన్నారు.

కూలీల మృతికి కారకులపై చర్యలు : ఎమ్మెల్యే

గోదావరిఖని, జనవరి 18: పట్టణంలో ఇద్దరు కూలీల మరణం తనను తీవ్రంగా కలిచివేసిందని, వారి కుటుంబాలకు అండగా ఉంటామని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పేర్కొన్నారు. వారి మరణానికి కారణమైన బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కల్లులో కల్తీ చేస్తున్నట్టు ఆరోపణలు వస్తున్నాయని, దీనిపై తగిన నిఘా పెట్టాలని, వీటి వెనుక ఉన్న డీలర్లపై చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. సంఘ విద్రోహ శక్తుల ఆగడాలను అరికట్టడంలో అధికారులకు తమ ప్రభుత్వం పూర్తి స్వేచ్ఛనిచ్చిందని, గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో మాదిరిగా ఎలాంటి ప్రలోభాలు ఉండవని ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ పేర్కొన్నారు.

న్యాబ్‌తో విచారణ జరిపించాలి...

కోల్‌సిటీ, జనవరి 18: గోదావరిఖనిలో కల్తీకలు తాగి ఇద్దరు కూలీలు మృతి చెందిన ఘటనపై టీఎస్ న్యాబ్‌తో విచారణ జరిపించాలని ఫోరం ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేష్ ఉపాధ్యక్షుడు నరేంద్ర డిమాండ్ చేశారు. ఎక్సైజ్‌శాఖ నామమాత్రపు తనిఖీలు చేయడంతో వారి పర్యవేక్షణ కొరవడి ప్రమాదకరమైన రసాయనాలతో కల్లును కల్తీ చేస్తున్నారన్నారు. ఆల్ఫాజోలం, క్లోరల్ హైడ్రేట్స్ వంటి రసాయనాలు వాడుతున్నారన్నారు. వీటిని సరఫరా చేస్తున్న వారిపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబాలకు రూ.20లక్షల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

బాధిత కుటుంబానికి ఎల్‌ఓసీ అందజేత

సుల్తానాబాద్, జనవరి 18: అనారోగ్యంతో బాధపడుతున్న ఓ వ్యక్తికి ముఖ్యమంత్రి ద్వారా రెండు లక్షల రుపాయల ఎల్‌ఓసీని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు అందజేశారు. సుల్తానాబాద్ మండలం గొల్లపల్లికి చెందిన శ్రీనివాస్‌కు రూ.2లక్షల చెక్కును పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణరావు హైదరాబాద్‌లోని సచివాలయంలో కుటుంబ సభ్యులకు ఎల్‌వోసి అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ బండారి రమేష్ పాల్గొన్నారు.

మొక్కల రక్షణకు చర్యలు

పెద్దపల్లి రూరల్, జనవరి 18: మండలంలోని గ్రామాల్లో ఏర్పాటు చేసిన నర్సరీల్లో మొక్కల రక్షణకు చర్యలు తీసుకుంటున్నట్లు ఏపీవో రమేష్‌బాబు అన్నారు. గురువారం మండలంలోని బ్రాహ్మణపల్లి, కనగర్తి గ్రామాల్లో నర్సరీలను పరిశీలించారు. ఈ సందర్భంగా హరితహారంలో భాగంగా మొక్కల రక్షణకు చర్యలు చేపట్టాలని సూచించారు.

ఆలయాల్లో శుద్ధి కార్యక్రమాలు

పెద్దపల్లి రూరల్ , జనవరి 18: అయోధ్యలో ఈ నెల 22న శ్రీరాముని విగ్రహ పునఃప్రతిష్ఠ కార్యక్రమాన్ని పురస్కరించుకుని గురువారం మండలంలోని పెద్దబోంకూర్ చెన్నకేశవస్వామి ఆలయం, రాగినేడు రామాలయంలో గ్రామస్థులు ఆలయ పరిసరాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమాల్లో గ్రామ ప్రజలు, అర్చకులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్యాలయం ప్రారంభం

ఓదెల, జనవరి 18: మండలంలోని భీమరపల్లిలో గురువారం గ్రామపంచాయతీ నూతన కార్యాలయాన్ని సర్పంచ్ కల్లెపల్లి సరిత-రవికుమార్ ప్రారంభించారు. కాగా కార్యాలయానికి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధుల పేర్లతో ఉన్న శిలాఫలకం పెట్టడాన్ని కాంగ్రెస్ నాయకులు వ్యతిరేకిస్తున్నారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మూల ప్రేంసాగర్‌రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ ప్రొటోకాల్ నిబంధనలకు విరుద్ధంగా కావాలనే ఎమ్మెల్యేకు సమాచారం లేకుండా నూతన గ్రామ పంచాయతీ కార్యాలయం ప్రారంభించారన్నారు. ఈ విషయమై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

అనారోగ్యంతో ఉన్న మహిళకు శ్రీపాద ట్రస్ట్ అండ

రామగిరి, జనవరి 18: మండలంలోని కల్వచర్ల గ్రామానికి చెందిన ముత్యం శంకరమ్మ అనే నిరుపేద మహిళ అనారోగ్యంతో బాధపడుతుండగా శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు అండగా నిలిచారు. ప్రమాదంలో శంకరమ్మ తలకు తీవ్ర గాయం కాగా హైదరాబాద్ ఆసుపత్రిలో ఇటీవల బ్రేన్ సర్జరీ చేశారు. కాగా మరోసారి మెడికల్ చెకప్ కోసం స్థానికులు శ్రీనుబాబు దృష్టికి తీసుకెళ్లడంతో తక్షణం స్పందించి ఉస్మానియా ఆసుపత్రి ఆర్‌ఎంతో మాట్లాడారు. మెరుగైన వైద్య పరీక్షలు అందేలా కృషి చేశారు. శంకరమ్మ కుటుంబ సభ్యులు శ్రీనుబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

రామగిరి, జవవరి 18: మండలంలోని కల్వచర్ల గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన ఆసం శంకర్ అనారోగ్య కారణాలతో గురువారం ప్రభుత్వ ఆసుపత్రిలో మృతిచెందాడు. ఆసం శంకర్ ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్న సింగరేణి కార్మికుడు రేండ్ల కుమారస్వామి తక్షణ సహాయంగా తన సొంత డబ్బులు రూ.5వేలను మృతుడి కుటుంబానికి అందజేసి ఉదారత చాటుకున్నారు. కుమారస్వామి స్థానికంగా అందుబాటులో లేకపోవడంతో తన బంధువు చేతుల మీదుగా వితరణ చేయించారు. ఈ కార్యక్రమంలో మృతుని కుటుంబ సభ్యులు ఉన్నారు.

ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం

అంతర్గాం, జనవరి 18: అంతర్గాం మండల పరిధిలోని 27పోలింగ్ కేంద్రాలకు సంబంధించి ఈ నెల 20, 21తేదీల్లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తహసీల్దార్ పీ రాంమోహన్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. తేది:01-01-2024వరకు 18సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఫారం నంబరు 6 ద్వారా సంబంధిత బీఎల్‌ఓల ద్వారా ఓటు నమోదు చేసుకోవాలని కోరారు. సవరణల కోసం ఫారం నంబరు 8, తొలగింపు కోసం ఫారం నెం.7ను వినియోగించుకోవాలని కోరారు.

ఆర్టీఐ యాక్టు రాష్ట్ర సెమినార్‌కు ఆహ్వానం



ఇనుముల సతీష్.

మంథని, జనవరి 18: హైదరాబాద్‌లోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో రెండు రోజుల పాటు నిర్వహించే సమాచార హక్కు చట్టం రాష్ట్ర స్థాయి సెమినార్ వర్క్ షాపుకు మంథనికి చెందిన సమాచార హక్కు చట్టం కార్యకర్త ఇనుముల సతీష్‌కు ఆహ్వానం అందింది. ఈ మేరకు ఈనెల 19, 20వ తేదీల్లో నిర్వహించే ప్రొయాక్టివ్ డిస్క్లోయూర్స్ ఆఫ్ ఇన్ఫార్మేషన్ అనే వర్క్ షాపులో రెండు రోజుల పాటు రాష్ట్ర స్థాయిలో వివిధ శాఖల అధికారులతో పాటు ఆర్‌టీఐ ఆక్టివిస్ట్‌లకు నిర్వహించే సెమినార్‌లో పాల్గొనాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి, డైరెక్టర్ జనరల్ పంపిన లేఖలో పేర్కొన్నారు. కాగా పెద్దపల్లి జిల్లా మంథని నుంచి రాష్ట్ర స్థాయి వర్క్‌షాపు సెమినార్‌కు ఇనుములకు ఆహ్వానం అందడం పట్ల పలువురు సమాచార హక్కు చట్టం కార్యకర్తలు, అభిమానులు హర్షం వ్యక్తం చేశారు.


మోదీతోనే దేశ ప్రగతి సాధ్యం

మంథని, జనవరి 18: దేశ ప్రగతి ప్రధాని నరేంద్ర మోదీతోనే సాధ్యమని బీజేపీ నాయకుడు బూడిద తిరుపతి కొనియాడారు. వికసిత భారత్ సంకల్ప్ యాత్రలో భాగంగా స్థానిక గాంధీచౌక్‌లో గురువారం నిర్వహించిన దృశ్య శ్రవణ వీక్షణ కార్యక్రమంలో కేంద్రంలోని మోదీ ప్రభుత్వంలో ప్రజా సంక్షేమ పథకాలపై ప్రజలకు, అధికారులకు వివరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ, పట్టణస్థాయిలో నరేంద్ర మోదీ పరిపాలనలో ఎంతో అభివృద్ధి చెందాయన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు సబ్బని సంతోష్, బోగోజు శ్రీనివాస్, నాంపల్లి రమేష్. బోయిని నారాయణ, ఎడ్ల సాగర్, గుంటి పల్లి గురువేష్, సురేందర్, పార్వతి విష్ణులు పాల్గొన్నారు.

రుణాలను గడువులోగా చెల్లించాలి

మంథని, జనవరి 18: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా రుణాలు పొందిన రైతులు గడువు తేదీలోగా చెల్లించాలని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ కోరారు. గురువారం సంఘ కార్యాలయంలో మండలంలోని బిట్టుపల్లి గ్రామానికి చెందిన మందల ప్రకాష్ రెడ్డికి దీర్ఘకాలిక రుణం కింద మంజూరైన రూ.6 లక్షల విలువగల చెక్కును సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అందజేశారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ, స్వల్పకాలిక, దీర్ఘకాలిక, ఇతర రుణాలకు సంబంధించిన బకాయిలను రైతులు త్వరితగతిన చెల్లించాలన్నారు. సమావేశంలో డైరెక్టర్ కొత్త శ్రీనివాస్, ఎంపిటీసీ గుమ్మడి సత్యవతి-రాజయ్య, కార్యదర్శి అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రామ నామ ఆకృతిలో అల్ఫోర్స్ విద్యార్థుల ప్రదర్శన



రామనామ స్మరణ ఆకారంలో విద్యార్థులు

సుల్తానాబాద్, జనవరి 18: అయోధ్య రామ మందిరం ప్రారంభోత్సవ నేపథ్యంలో సుల్తానాబాద్ అల్ఫోర్స్ పాఠశాలలో విద్యార్థులు రామ నామ ఆకృతిలో గురువారం ప్రదర్శన నిర్వహించారు. అయోధ్య శ్రీరాముడి అక్షింతలు గ్రామాల్లో ఇంటింటికి పంపిణీ చేస్తున్న కార్యక్రమానికి తోడుగా అల్ఫోర్స్ విద్యార్థులు తమ భక్తిభావాన్ని చాటడం అభినందనీయమని విద్యాసంస్థల అధినేత నరేందర్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

22న సెలవు ప్రకటించాలి

ఎలిగేడు, జనవరి 18: అయోధ్యలోని రామ మందిరం ఈ నెల 22న ప్రారంభోత్సవం జరుగుతున్న దృష్ట్యా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికార సెలవు దినంగా ప్రకటించాలని మండల ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి తాటిపల్లి సతీష్‌బాబు అన్నారు. గురువారం ఆయన ఎలిగేడులో మాట్లాడుతూ హిందువుల ముఖ్య ప్రదేశమైన అయోధ్యలో శ్రీరాముని గుడి ప్రారంభోత్సవం సందర్భంగా ప్రతి గ్రామంలో కుటుంబ సభ్యులతో పండుగ వాతావరణంలో వేడుకలు జరుపుకోవాలన్నారు. 22న ఇంటి వద్ద ప్రతి ఒక్కరూ దీపాలు వెలిగించాలని అన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఉండటంతో క్రేంద, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా సెలవు దినంగా ప్రకటించాలని ఆయన కోరారు.



ఏఐటీయూసీ సివిల్ విభాగం పిట్ కమిటీ నియామకం

యైటింక్లయిన్‌కాలనీ, జనవరి 18: ఏఐటీయూసీ ఆర్జీ-2 ఏరియా సివిల్ డిపార్ట్‌మెంట్ పిట్ కమిటీ నియామకం అయ్యింది. గురువారం నూతన పిట్ కమిటీని బ్రాంచి నాయకులు సివిల్ డీజీఎం ధనుంజయకు పరిచయం చేశారు. పిట్ కమిటీ ద్వారా సివిల్ డిపార్ట్‌మెంట్ కార్మికుల సమస్యలు తెలియజేస్తామని, వాటిని పరిష్కరించేలా సహకరించాలని బ్రాంచి కమిటీ నాయకులు డీజీఎంను కోరారు. సివిల్ డిపార్ట్‌మెంట్ పిట్ సెక్రెటరీగా నాగుల శ్రీనివాస్, అసిస్టెంట్ పిట్ సెక్రెటరీగా సదా శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా బదావత్ శ్రీనివాస్, పిట్ సభ్యులుగా మొగిలి, ఓదేలు నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి వైస్‌ప్రెసిడెంట్ అన్నారావు, సహాయ కార్యదర్శి శ్యాంసన్, జీఎం ఆఫీస్ పిట్ సెక్రెటరీ మహేందర్ పాల్గొన్నారు.

జీవో 22ను గెజిట్ చేయాలి

యైటింక్లయిన్‌కాలనీ, జనవరి 18: రాష్ట్ర ప్రభుత్వం జీఓ 22ను గెజిట్ చేయాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఉపాధ్యక్షుడు బీ అశోక్ డిమాండ్ చేశారు. గురువారం కాలనీలో జోన్-2లో జరిగిన గేట్‌మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2021లో ఐదు జీఓలను జారీ చేసిందని, కానీ జీవో 22ను గెజిట్ చేయని కారణంగా సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు పెరగలేదని అన్నారు. రెండు దఫాలుగా సమ్మెలు చేసినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం కానీ సింగరేణి యాజమాన్యం కానీ వేతనాలు పెంచే దిశగా చర్యలు తీసుకోలేదని అశోక్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చిందని, దీన్ని నిలుపుకోవాలని అశోక్ డిమాండ్ చేశారు.

గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లపై జీఎం సమీక్ష

యైటింక్లయిన్‌కాలనీ, జనవరి 18: గణతంత్ర దినోత్సవ నిర్వహణపై ఆర్జీ-2 జీఎం సూర్యనారాయణ గురువారం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు విభాగాల వారిగా కమిటీలను ఏర్పాటు చేసి బాధ్యతలు అప్పగించారు. డివిజన్‌లోని ప్రతి కార్మిక కుటుంబం గణతంత్ర దినోత్సవ కార్యక్రమంలో పాల్గొనేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్మికులు, వారి కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జీఎం పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎస్వోటూ జీఎం అబ్దుల్ సలీం, డీజీఎం పర్సనల్ రాజేంద్రప్రసాద్, డీజీఎం సివిల్ ధనుంజయ, ఎస్ఎస్‌వో షరీఫ్ మహమ్మద్, రెస్క్యూ సూపరింటెండెంట్ మాధవరావుతో పాటు వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.



అధికారులతో చర్చిస్తున్న ఆర్జీ-2 జీఎం

సీహెచ్‌పీలో ఆధునికీకరణ పనుల పరిశీలన



పనులను పరిశీలిస్తున్న డైరెక్టర్

యైటింక్లయిన్‌కాలనీ, జనవరి 18: ఓసీపీ-3 సీహెచ్‌పీలో జరుగుతున్న ఆధునీకరణ పనులను గురువారం సింగరేణి డైరెక్టర్(ఈఅండ్‌ఎం) సత్యనారాయణరావు పరిశీలించారు. సీహెచ్‌పీ కార్యాలయంలో మ్యాప్ ద్వారా బొగ్గు రవాణాను సమీక్షించారు. అనంతరం సీహెచ్‌పీలో 161 కోట్లతో 10 వేల టన్నుల సామర్థ్యంతో నిర్మిస్తున్న గ్రౌండ్ లెవల్ బంకర్ నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. కాంట్రాక్టు నుండి నిర్మాణ పనుల వివరాలను అడిగితెలుసుకున్నారు. నూతన నిర్మాణాలైన సబ్‌స్టేషన్, రిటేయినింగ్ వాల్, ఫీడర్‌లను ఆయన పరిశీలించారు.

డైరెక్టర్ వెంట జీఎం సూర్యనారాయణ, జీఎం(ఈఅండ్‌ఎం, సీహెచ్‌పీలు) నవీన్‌కుమాఆర్, పీవో మధుసూదన్, ఏరియా ఇంజనీర్ నరసింహారావు, పీఈ రాజాజీ, అధికారులు ఎర్రన్న, మధుమోహన్, ధనుంజయ, సదానందం, షరీఫ్ మహమ్మద్ ఉన్నారు.